కీ॥శే॥ ఖండవెల్లి డేవిడ్ రాజ్ గారు
విశ్వంవాయిస్ మేనేజింగ్ డైరెక్టర్

# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 సంచిక : 44 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ మంగళవారం 22 అక్టోబర్ 2024 పేజీలు : 12 వెల : 2/-

రిపోర్టర్స్ కావలెను
విశ్వంవాయిస్
ఇది వరకే ఇతర మీడియా లో చేసిన వారికి ప్రాధాన్యత
వత్తిడి, టార్గెట్ లు ఏమి వుండవు
ప్రెస్ గుర్తింపు కార్డు ఇవ్వబడును
కంపెనీ షరతులు వర్తిస్తాయి
9246033999,7579339999 CALL NOW
WWW.VISWAMVOICE.COM

మహారాష్ట్రలో కాంగ్రెస్
## కీలక జాగ్రత్తలు
### హర్యానా సీన్ రిపీట్ కాకుండా !

**ముంబై :** హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తప్పకుండా గెలుస్తుందని పలు ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. అయితే ఫలితాలు మాత్రం పూర్తి భిన్నంగా వచ్చాయి. అంటే సర్వే సంస్థలకు కూడా అందనంతగా కాంగ్రెస్ పార్టీ తప్పటడుగులు **మిగతా 2లో..**

బెదిరింపులు పంపితే
## లైఫ్ పడిపోద్ది!
### కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** గత కొన్ని రోజులుగా భారతదేశ విమానయాన సంస్థలకు చెందిన విమానాలకు వరుస బెదిరింపులు వస్తున్న సంగతి తెలిసిందే. గత వారం రోజుల **మిగతా 2లో..**

వైఎస్ జగన్‌పై
## షర్మిల కౌంటర్లు
### మోడీకి తాలింపు.. బాబుకు లాలింపు..

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మరోసారి జగన్ పై విరుచుకుపడ్డారు. మోడీని జగన్ ని ఓ గాటిన కడుతూ, బాబుకు సూచనలు చేస్తూ, తాజాగా ఆన్ లైన్ వేదికగా సంచలన వ్యాఖ్యలు చేశారు! ఈ సందర్భంగా వైఎస్సార్ ను గుర్తు చేసుకున్న షర్మిళ.. మోడీ వారసుడు జగన్ అంటూ ఫైరయ్యారు. ఇప్పుడు ఈ వ్యాఖ్యలు నెట్టింట హాట్ టాపిక్ గా మారాయి. అవును... ఈ ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల సమయంలో వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి, తన సోదరుడు జగన్ పై నిప్పులు చెరిగిన ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల.. తాజాగా దాదాపు అదే స్థాయి డోస్ తో మరోసారి విరుచుకు **మిగతా 2లో..**

రేవంత్‌పై పెరుగుతున్న
## వ్యతిరేకతలు !
### హైడ్రా.. మూసీ అంటూ హడావుడి చేస్తే ...

**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :** మంచి చేయాలనుకోవటం తప్పేం కాదు. వ్యవస్థల్ని మార్చాలనుకునే ప్రయత్నాన్ని తప్పనిసరిగా స్వాగతించాల్సిందే. ఏళ్లకు ఏళ్లుగా నడుస్తున్న తప్పుడు పద్ధతుల్ని కరెక్టు చేయాలనుకోవటం మంచిదే అయినా.. దానికి పక్కా వ్యూహం అవసరం. అంతే కానీ.. హైడ్రా రంగనాథ్ మాదిరి హడావుడిగా.. లేడికి లేచిందే అన్న సామెతకు తగ్గట్లు వ్యవహరిస్తే లాభం కంటే నష్టమే ఎక్కువగా జరుగుతుంది. రేవంత్ సర్కారు కొలువు తీరిన తర్వాత.. గత ప్రభుత్వం అనుసరించిన సానుకూల వాతావరణాన్ని కొనసాగిస్తూ.. సెంటిమెంట్ ను బలోపేతం **మిగతా 2లో..**

తప్పు చేసిన వారికి
# తాట తీయాల్సిందే

- పోలీసుల సంక్షేమానికి ఏడాదికి రూ. 20 కోట్లు చొప్పున ఇస్తాం
- విశ్రాంతి అనేది లేకుండా ప్రజల రక్షణ కోసం నిత్యం కష్టపడే వాళ్లు పోలీసులు
- ఎపి పోలీస్ అంటే ఒక బ్రాండ్.. మళ్లీ పోలీసు శాఖను బలోపేతం చేస్తాం
- రూ.12 కోట్లతో తన ఇంటికి కంచె వేసుకున్న మాజీ సీఎం జగన్
- సర్వేరాళ్లకు రూ. 700 కోట్లు ఖర్చు చేసిన గత ముఖ్యమంత్రి
- సీసీటీవీ కెమెరాల నిర్వహణకు కోసం రూ. 10 కోట్లు కూడా విడుదల చెయ్యలేదు
- రానున్న రోజుల్లో 6100 కానిస్టేబుల్ పోస్టులు భర్తీ చేస్తాం-సాకేంతికంగా సౌకర్యాలు కల్పిస్తాం
- పోలీసు అమరవీరుల సంస్మరణ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా సోమవారం విజయవాడ, ఇందిరాగాంధీ మున్సిపల్ మైదానంలో జరిగిన కార్యక్రమంలో గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ పోలీస్ అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. వారి కుటుంబాలను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు వదిలిన పోలీసుల త్యాగాలను స్మరించుకుంటూ ఏటా అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. 1959, అక్టోబర్ 21వ తేదీన భారత్-చైనా సరిహద్దు లధక్ లోయలో భారతదేశ పోలీస్ బృందంపై చైనా ఆకస్మిక **మిగతా 2లో..**

## ఉప ముఖ్యమంత్రి పవన్‌కు కోర్టు సమన్లు
### వ్యక్తిగతంగా హాజరు కావాలని ఆదేశాలు!

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కు హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు సమన్లు జారీ చేసింది. ఇందులో భాగంగా... నవంబర్ 22న వ్యక్తిగతంగా న్యాయస్థానంలో హాజరుకావాలని ఆదేశించింది. పవన్ కల్యాణ్ తో పాటు తెలంగాణ ప్రభుత్వ కార్యదర్శి శాంతి కుమారికి కూడా కోర్టు సమన్లు జారీ చేసినట్లు తెలుస్తోంది. అవును... తిరుమల లడ్డూ వివాదంలో ఓ న్యాయవాది వేసిన పిటిషన్ మేరకు కోర్టు ఈ సమన్లు జారీ చేసింది. తిరుమల లడ్డూ విషయంలో పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై ఓ న్యాయవాది ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. ఆ పిల్ ను విచారణకు స్వీకరించిన సిటీ సివిల్ కోర్టు.. పవన్ కల్యాణ్ కు సమన్లు జారీ చేసింది. కాగా... తిరుమల లడ్డూ తయారీలో వాడే నెయ్యిలో జంతువుల కొవ్వు కలిసిందంటూ.. పవన్ కల్యాణ్ చేసిన ఆరోపణలు తీవ్ర దుమారం రేపిన సంగతి **మిగతా 2లో..**

## జగన్‌ను వెంటాడుతున్న 'మూడు' హామీలు!

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్.. ఇప్పటికిప్పుడు ఎన్నికలు రావాలని కోరుకుని ఉండొచ్చు.(కోరుకుంటున్నారు కూడా) కానీ, రావు. వచ్చినా.. ఆయన గెలిచే పరిస్థితి లేదు. కానీ, దీనిని ఆయన ఒప్పుకోరు. ఎందుకంటే.. చంద్రబాబు ఇస్తానన్న మాతృవందనం ఇవ్వలేదుగా అంటున్నారు. ఇంకోమాట చెప్పమంటే.. రైతులకు ఇస్తానన్న రూ.20 వేల గురించి మాట్లాడడం లేదుగా అంటున్నారు. అంతేతప్ప.. తానుజనంలో వస్తే.. తనకు ఎదురయ్యే ప్రశ్నల గురించి మరిచిపోతున్నారు. ఓడిపోయినంత మాత్రాన, 11 స్థానాలకే పరిమితమైనంత మాత్రాన జనాలు అంత తొందరగా మరిచిపోరు. ఇదే నిజమైతే.. కాంగ్రెస్ పార్టీకి కనీసం ఒక్కసీటైనా ఇచ్చేవారు కదా!? గొంతు చించుకుని గగ్గోలు పెట్టిన వైఎస్ షర్మిలకు కనీసం కడప సీటైనా దక్కి ఉండేది కదా! సో.. ప్రజలు అంత గుర్తులేని వారు.. మతిమరుపు మనుషులు అనుకుంటే పొరపాటే. ఇవన్నీ ఎందుకు చెప్పాల్సి వస్తోందంటే.. జగన్ ఇచ్చిన కీలక హామీల్లో మూడు ఆయన మరిచిపోయారు. జనాలు గుర్తు **మిగతా 2లో..**

మహిళలకు కూటమి సర్కార్
## గుడ్ న్యూస్ !

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీలో ఈ ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు ఎంత ప్రభావం చూపించాయనేది తెలిసిన విషయమే. కూటమి పార్టీలు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలపై ప్రజలు **మిగతా 2లో..**

### అమలాపురంలో ఘనంగా పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం

4

## మహిళలకు ఉచిత బస్సు హామీ ఏమయింది?

### సూపర్ సిక్స్ పథకాలు వెంటనే అమలు చేయాలి
### జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఆర్టీసీ కాంప్లెక్స్ దగ్గర నిరసన
### సూపర్ సిక్స్ మోసమంటూ జిల్లా చీఫ్ డాక్టర్ విశ్వేశ్వర రెడ్డి విమర్శ

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీని కూటమి ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ,జిల్లా మహిళా కాంగ్రెస్ విభాగం సంయుక్తంగా డిమాండ్ చేసింది. పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి పిలుపు **మిగతా 2లో..**

(మొదటిపేజీ తరువాయి)

## కీలక జాగ్రత్తలు

వేసింది. అయితే దీన్ని మర్చిపోవడమే కాకుండా ఆ తప్పుల్ని తిరిగి మహారాష్ట్రలో చేయకుండా కాంగ్రెస్ జాగ్రత్తలు తీసుకుంటోంది. ముఖ్యంగా కూటమి విషయంలో కాంగ్రెస్ ఆచితూచి వ్యవహరిస్తోంది. నవంబర్ 20న ఒకే దశలో జరగనున్న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మహావికాస్ అఘాడీలో భాగంగా శివసేన ఉద్ధవ్ వర్గం, ఎన్సీపీ శరద్ పవార్ వర్గంతో కలిసి పోటీ చేస్తోంది. దీంతో టికెట్ల కేటాయింపు అంశం చాలా కీలకంగా మారింది.

## లైఫ్ పడిపోద్ది!

వ్యవధిలో 100కి పైగా బెదిరింపులు వచ్చాయంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారాన్ని కేంద్రం చాలా సీరియస్ గా తీసుకొంది. అవును... గత కొన్ని రోజులుగా విమానయాన సంస్థలను, విమాన ప్రయాణికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న బెదిరింపుల విషయంలో ప్రభుత్వం సీరియస్ గా ఉందని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా బెదిరింపులకు పాల్పడేవారిని నో-ఫ్లై జాబితాలో చేర్చేలా చట్టాలను సవరిస్తున్నామని అన్నారు.

## షర్మిల కౌంటర్లు

పడ్డారు. ఈ సందర్భంగా ఫీజు రీయింబర్స్ మెంట్ పథకం టాపిక్ ఎత్తుకున్న ఆమె... జగన్ పై ఫైరయ్యారు. ఈ సందర్భంగా ఎక్స్ లో పోస్ట్ పెట్టిన షర్మిళ... మహానేత హయాంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన ప్రతిష్ఠాత్మక పథకం, వైఎస్సార్ మానస పుత్రిక 'ఫీజు రీయింబర్స్ మెంట్' పథకం అని అన్నారు. ఈ సందర్భంగా... పేద బిడ్డల జీవితాల్లో వెలుగులు నింపి.. ఎంతోమంది ఇంజినీర్లను, డాక్టర్ లను తయారు చేసిన గొప్ప పథకం అని తెలిపారు. ఇంతటి పథకాన్ని నాడు వైఎస్సార్ అద్భుతంగా అమలు చేస్తే.. సొంత కొడుకై ఉండి కూడా జగన్ తన హయాంలో పథకాన్ని నీరు గార్చారని.. విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజులు రూ.3,500 కోట్లు పెండింగ్ పెట్టడం సిగ్గుచేటని షర్మిళ నిప్పులు కక్కారు.

## వ్యతిరేకతలు !

చేసుకుంటూ.. తప్పుడు విధానాల ప్రక్షాళనను చేపట్టాలి. అంతే తప్పించి.. రాత్రికి రాత్రి బొమ్మ మొత్తం మార్చేయటానికి ఇదేమీ సినిమా కాదన్న విషయాన్ని సీఎం రేవంత్ అండ్ కో మిస్ కావటం పెద్ద సమస్యగా చెబుతున్నారు. 2024 - 25 తొలి ఆర్నెల్ల కాలంలో తెలంగాణ ప్రభుత్వం ఆశించిన ఆదాయానికి దగ్గర దగ్గర రూ.5వేల కోట్లు (మరింత సరిగ్గా చెప్పాలంటే రూ.4719 కోట్లు) తగ్గుదల రావటంతో సర్కారు షాక్ తిన్నట్లుగా చెబుతున్నారు. నిజానికి వ్యవస్థలో ఏం చేయాలన్నా.. నిధులు అవసరం. అలాంటిది కొత్తగా ఆదాయ మార్గాల్నిపెంచకున్నా.. ఎప్పటిలా వచ్చే ఆదాయాలు తగ్గకుండా చూసుకోవాల్సిన అవసరం ఉంది. ఆ విషయంలో రేవంత్ కాస్త తొందరపాటుతో వ్యవహరించారన్న మాట వినిపిస్తోంది. ఆర్థిక సంవత్సరం తొలి అర్థభాగంలో నిర్దేశించిన లక్ష్యం రూ.42,034 కోట్లు కాగా అందులో రూ.4719 కోట్ల మేర తగ్గటాన్నిప్రభుత్వం సీరియస్ గా పరిగణిస్తోంది. ఈ క్రమంలో ఆదాయం ఎందుకు తగ్గుతోంది? ఇతర రాష్ట్రాల మాదిరి ఎందుకు పెంచలేకపోతున్నామనే అధ్యనం చేసి చెప్పాలని ప్రభుత్వ శాఖలను తాజాగా ఆదేశించింది. నిజానికి రేవంత్ సర్కారు కొలువు తీరిన తర్వాత అప్పటికే స్తబ్దుగా ఉన్న రియల్ ఎస్టేట్ మార్కెట్ ఊపు తేవటానికి పెద్దగా ప్రయత్నాలు ఏమీ చేయలేదు. ఇది సరిపోదన్నట్లు ఫోర్త్ సిటీ అంటూ కొత్త కన్ఫ్యూజన్ షురూ చేశారు. మరోవైపు హైడ్రా పేరుతో చెరువుల ఎఫ్ టీఎల్ పరిధిలో నిర్మించిన అక్రమ నిర్మాణాల కూల్చివేతల్ని ఒక ఉద్యమంలా చేశారు.

## తాట తీయాల్సిందే

దాడి చేసిందన్నారు. తక్కువ సిబ్బంది ఉన్నా.. ప్రాణాలు పోతాయని తెలిసినా లెక్కచేయకుండా తిరుగుబాటు చేశారన్నారు. ఆ సంఘటనలో పదిమంది పోలీసులు ప్రాణాలు కోల్పోయారన్నారన్నారు. అలాంటి త్యాగవీరులను స్మరించుకోవాలనే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించుకుంటున్నామన్నారు. మన రాష్ట్రంలో చూస్తే విధి నిర్వహణలో సీనియర్ అధికారులు సైతం ప్రాణత్యాగం చేశారన్నారు. ఐపీఎస్ అధికారులు కేఎస్ వ్యాస్, పరదేశి నాయుడు, ఉమేష్ చంద్ర వంటి వారు న్యాయం కోసం, ధర్మం కోసం, ప్రజల కోసం పనిచేసి, ప్రాణత్యాగం చేశారన్నారు. ఇలా అనేక మంది మరణించారన్నారు. వారందరి ఆత్మకు శాంతికలగాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నానన్నారు. వారి స్ఫూర్తి ప్రతి పోలీస్‌లోనూ ఉందన్నారు. అమరవీరుల కుటుంబ సభ్యులకు అండగా నిలిచామన్నారు. వారి కుటుంబ సభ్యులు ఉన్నత సర్వీసుల్లో ఉంటూ నేడు రాష్ట్ర ప్రగతికోసం పనిచేసే పరిస్థితికి వచ్చారన్నారు.

**పోలీస్ శాఖ అత్యంత కీలకం :** అన్ని శాఖల కంటే పోలీస్ శాఖ అత్యంత కీలకమని.. సమాజ హితం కోసం చేసే కృషిలో పోలీసులు కీలకపాత్ర పోషిస్తున్నారు. ప్రజల ప్రాణాలు, ఆస్తులను కాపాడేందుకు రాత్రి, పగలూ అని లేకుండా కష్టపడేది పోలీసులు అని అన్నారు. సంఘ విద్రోహ శక్తులు అనేక రూపాల్లో సమాజానికి సవాళ్లు విసిరే సందర్భంలో వాటిని ఎదుర్కొంటూ ప్రజలను కాపాడటంలో పోలీసుల కృషి వెలకట్టలేనిదన్నారు. 24%శ%7 గా పాటు పనిచేస్తూ విధుల్లో ఉండే పరిస్థితన్నారు. ఇటీవల విజయవాడ వరదల సమయంలో ప్రజలను కాపాడటంలో విశేష కృషి చేసిన పోలీసులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానంలోని బ్రహ్మోత్సవాలు, ఇంద్రకీలాద్రిపై దసరా ఉత్సవాలు సమయంలో పోలీసులు బాగా పనిచేశారన్నారు. శాంతి, భద్రతలను కాపాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందిలేకుండా దర్శనం చేసుకునేలా కృషిచేశారన్నారు.

**శాంతి, భద్రతలకు తొలి ప్రాధాన్యం :** ఏపీ పోలీసులు సమైక్యాంధ్రప్రదేశ్‌లో గానీ, ఇప్పుడుగానీ దేశంలో ఓ ప్రత్యేక బ్రాండ్ ఉన్న పోలీసులుగా గుర్తింపు సాధించారన్నారు. నక్సలిజాన్ని, కమ్యూనల్ హింసను, ఫ్యాక్షనిజాన్ని, రౌడీయిజాన్ని ఉక్కుపాదంతో అణచివేసిన ఘనత ఏపీ పోలీసులకే దక్కిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో జీరో క్రైమ్ ఉండాల, ఎవరైనా నేరాలు చేయాలంటే భయపడే పరిస్థితి రావాలని, దానికోసం సమర్థవంతమైన, పటిష్టమైన వ్యవస్థకు శ్రీకారం చుట్టాలన్నారు. శాంతి, భద్రతలు అనేవి ప్రభుత్వానికి మొదటి ప్రాధాన్యమన్నారు. పోలీసు సంక్షేమం అనేది ఈ ప్రభుత్వ బాధ్యత, పోలీసు వ్యవస్థను పటిష్ట యంత్రాంగంగా తయారుచేయడం మా కర్తవ్యంగా భావిస్తున్నానన్నారు.

**పోలీసు వ్యవస్థలో సంస్కరణలు తెచ్చాం :** 2014 తర్వాత పోలీసు వ్యవస్థలో అనేక మార్పులు తీసుకొచ్చామని, అవసరం మేరకు వాహనాలు, పరికరాలు, సాంకేతిక సౌకర్యాలను అందుబాటులో ఉంచామన్నారు. ఏపీ పోలీస్ అంటే దేశంలోనే మోడల్ పోలీస్ గా ఉండాలనే ఉద్దేశంతో వివిధ చర్యలు తీసుకున్నామన్నారు. 2014-19లో రూ. 600 కోట్లు ఖర్చు చేశామన్నారు. కొత్తగా వాహనాలకు రూ. 150 కోట్లు ఖర్చు చేశామన్నారు. పోలీస్ స్టేషన్లు, నివాస క్వార్టర్స్‌లో మౌలిక సదుపాయాలు కోసం, మంగళగిరి పోలీస్ హెడ్ క్వార్టర్స్, టెక్ టవర్ నిర్మాణం కోసం రూ. 170 కోట్లు ఖర్చుచేశామన్నారు. పోలీసుకార్యాలయాల మరమ్మతులు, నిర్వహణ కోసం రూ. 60 కోట్లు ఖర్చు చేశామన్నారు. అధునాతన టెక్నాలజీ రావాలనే ఉద్దేశంతో రూ. 27 కోట్లు ఖర్చుచేసి, ఏపీఎఫ్ఎస్ఎల్ ఎక్విప్‌మెంట్‌ను కొనుగోలు చేశామన్నారు. దేశంలోనే అత్యాధునిక ఎఫ్ఎస్ఎల్ ల్యాబ్‌ను సమైక్యాంధ్రాలో ఆనాటి ముఖ్యమంత్రిగా హైదరాబాద్‌లో ఏర్పాటుచేశామన్నారు. కమ్యూనికేషన్ సిస్టమ్, డేటా సెంటర్ కోసం రూ. 25 కోట్లు, ఆయుధాలు, మొబిలిటీ, ఇతర నిర్మాణాల కోసం రాష్ట్ర వాటా కింద రూ. 80 కోట్లు, పోలీసు సంక్షేమం కోసం అయిదేళ్లలో రూ. 55 కోట్లు, ఈ-ఆఫీస్ కోసం రూ. 20 కోట్లు ఖర్చు చేశామన్నారు. ఇలా 617 పనులకు రూ. 320 కోట్లు ఖర్చు చేసి ముందుకెళ్లుతున్నామన్నారు. పోలీసు శాఖను సమర్థవంతంగా నిర్వహించాలని, ఎక్కడికక్కడ సవాళ్లను దీటుగా ఎదుర్కొనేందుకు గ్రేహౌండ్స్‌ను ఏర్పాటుచేశామన్నారు. విశాఖపట్నంలో దీనికోసం ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటుచేశామన్నారు. కేంద్రం రూ. 219 కోట్లు ఇచ్చేందుకు సిద్ధపడితే గత ప్రభుత్వం అది కూడా తీసుకోలేకపోయారన్నారు. కొత్తగా ఫోరెన్సిక్ ల్యాబ్‌ను ఏర్పాటుచేయడం, రీజనల్ ల్యాబ్స్ ఏర్పాటుచేయడానికి కేంద్రం రూ. 152 కోట్లు మంజూరుచేస్తే అదికూడా తీసుకోలేకపోయారన్నారు. పోలీసు వ్యవస్థను ప్రక్షాళన చేసేందుకు, ఆధునికీకరించేందుకు కేంద్రం ఎప్పటికప్పుడు ముందుకొస్తోందన్నారు. పోలీసులపై పెట్టే పెట్టుబడి.. రాష్ట్ర అభివృద్ధికి పెట్టే పెట్టుబడిగా భావించి రాష్ట్ర ప్రభుత్వాలు అందుకు కృషిచేస్తున్నాయన్నారు.

**సాంకేతికతను ఎప్పడికప్పుడు అందిస్తున్నాం :** నేను ముఖ్యమంత్రిగా తొలిసారి బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఎప్పుడూ పోలీసు వ్యవస్థపై ప్రత్యేక శ్రద్ధపెట్టామన్నారు. ఆధునిక ఆయుధాలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని పోలీసు శాఖకు ఎప్పటికప్పుడు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలకుందన్నారు. మనవద్ద అధునాతన ఎక్విప్‌మెంట్ లేకుంటే నేరస్థులతో పోరాడలేమని, పోలీసు వ్యవస్థపై ప్రత్యేక దృష్టిపెడతామని, ఆధునిక పరికరాలు తెప్పిస్తామన్నారు.. రూ. 100 కోట్ల పైబడిన బిల్లులుంటే వాటన్నింటినీ పరిష్కరించామన్నారు. దిశ చట్టం లేదుగానీ.. దిశ పేరుతో వాహనాలకు రూ. 16 కోట్ల బిల్లు పెండింగ్ పెడితే అవి కూడా చెల్లించామన్నారు. కమ్యూనికేషన్ పరికరాలు, నిర్మాణాలు, సైబర్ ల్యాబ్ కోసం గత ప్రభుత్వం రూ. 20 కోట్లు పెండింగ్ పెడితే వాటిని క్లియర్ చేశామన్నారు. కేంద్రమిచ్చే నిధుల్లో రాష్ట్ర వాటా కింద 2021-22 వరకు ఇవ్వాల్సిన రూ. 61 కోట్లు పెండింగ్ పెడితే వాటిని క్లియర్ చేశామన్నారు. ఎవరైనా తప్పుచేస్తే వెంటనే వారిని పట్టుకునే వ్యవస్థ మనదగ్గర ఉంటే ఎవరైనా భయపడే పరిస్థితి ఉంటుందన్నారు. గత ప్రభుత్వం హయాంలో కక్షసాధింపు, రాజకీయ వేధింపుల కోసం పోలీసులను తయారుచేసే పరిస్థితికి వచ్చారన్నారు. అలాంటి పనులకు ప్రతిష్టాత్మక ఐపీఎస్ వ్యవస్థను ఉపయోగించారన్నారు. పోలీసులంటే రాగద్వేషాలకు అతీతంగా పనిచేసే వ్యవస్ఞ, నేరస్థులు ఏ రూపంలో వచ్చినా పసిగట్టి సమర్థవంతంగా ఎదుర్కొనే వ్యవస్థ అని అన్నారు. ఆనాటి ముఖ్యమంత్రి రక్షణ కోసం రూ. 12 కోట్లతో కంచె వేసుకొనన్నారన్నారు. ఫింగర్ ప్రింటింగ్ ఐడెంటిఫికేషన్ వంటి వ్యవస్థ నిర్వహణ కోసం అయిదేళ్లలో రూ. 10 కోట్లు ఇవ్వలేకపోయారన్నారు. మరోవైపు సర్వే రాళ్లపైన రూ. 700 కోట్లు తగలేసిన వ్యక్తి సీసీటీవీ కెమెరాల కోసం రూ. 700 కోట్లు ఇవ్వలేకపోయారన్నారు. ఈ మొత్తం ఇచ్చుంటే ఈరోజు అఘాయిత్యాలు జరిగే పరిస్థితి ఉండేది కాదన్నారు. విశాఖలో రూ. 500 కోట్లతో ప్యాలెస్ కట్టుకున్న వ్యక్తి పోలీసులకు సరెండర్ లీవ్‌లు ఇవ్వకపోవడం చాలా బాధాకరన్నారు. నాకు కూడా పెను సవాళ్లు ఉన్నాయని, రూ. 10,50,000 కోట్లు గత ప్రభుత్వం వారసత్వంగా తీసుకున్న అప్పులన్నింటికీ వడ్డీ చెల్లించాలన్నారు. అప్పులు చెల్లించాల్సి ఉంది, ఇదే సమయంలో మీ సంక్షేమానికి పనిచేయాల్సిన అవసరముందన్నారు.

## పవన్‌కు కోర్టు సమన్లు

తెలిసిందే. ఇదే సమయంలో.. ఆ కల్తీ నెయ్యితో చేసిన లడ్డూలనే అయోధ్య ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా కూడా పంపించినట్లు పవన్ తెలిపారు. దీంతో... ఈ విషయం తీవ్ర చర్చనీయాంశం అయ్యింది. ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది.

## జగన్‌ను వెంటాడుతున్న 'మూడు' హామీలు!

పెట్టుకున్నారు. అవన్నీ కూడా.. సమాజాన్ని మూడు వర్గాలుగా విభజిస్తే.. ఆ మూడు హామీలు కూడా.. మూడు వర్గాలపై ప్రభావం చూపించినవే. కానీ, జగన్ మాత్రం వాటిని లైట్ తీసుకున్నారు. ఆ ఏమవుతుందిలే.. జనాలు మరిచిపోయి ఉంటారని అనుకున్నారు. కానీ, ఇప్పటికీ.. ఆ మూడు హామీలు లైవ్‌లో ఉన్నాయి. 1) మెగా డీఎస్సీ. ఇది లక్షలాది మంది నిరుద్యోగులకు కలలు రేపిన జగన్ కీలక హామీ. 2019లో అధికారంలో రాగానే నెరవేరుస్తానన్న హామీ. కానీ, ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ కూడా వేయలేకపోయారు. విద్యార్థులు, నిరుద్యోగులు ఈ హామీని మరిచిపోలేక పోతున్నారు. 2) సీపీఎస్ రద్దు. ఇది ఉద్యోగులకు సంబంధించిన కీలక హామీ. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 4 లక్షల మంది ఉద్యోగులకు సంబంధించి సీపీఎస్ రద్దుపై కూడా జగన్ హామీ ఇచ్చారు. దీనిని కూడా ఐదేళ్లలో ఆయన నెరవేర్చలేక పోయారు. 3) విడతల వారీగా మద్య నిషేధం. దీనికి పై రెండింటికి తేడా ఉంది. పైరెండు హామీలను వారు కోరుకుంటే జగన్ ఇచ్చారు.

## గుడ్ న్యూస్ !

ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ఈ క్రమంలో... ఇప్పటికే సామాజిక పెన్షన్ లను రూ.4,000కు పెంచుతూ కూటమి సర్కార్ నిర్ణయం తీసుకుని, అమలు చేస్తోంది. ఇదే క్రమంలో... 'ఉచిత' ఇసుక, నూతన లిక్కర్ పాలసీ హామీలను అమలుచేసింది. త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం, ప్రతీ మహిళకు నెలకు రూ.1,500, నిరుద్యోగ భృతి మొదలైన పథకాలను త్వరలో అమలు చేస్తామని చెబుతున్నారు. ఈ సమయంలో దీపావళి కానుకగా గుడ్ న్యూస్ చెప్పింది కూటమి ప్రభుత్వం. అవును... దీపావళి నుంచి రాష్ట్రంలో ఉచిత వంట గ్యాస్ సిలిండర్ల పథకాన్ని అమలు చేయనున్నట్లు రాష్ట్ర ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదేండ్ల మనోహర్ తెలిపారు. తెనాలిలో నిర్వహించిన పల్లె పండుగ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి.. ఈ సందర్భంగా ఈ విషయాన్ని వెల్లడించారు. దీపావలి నుంచే ఈ పథకం అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా స్పందించిన ఆయన... సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సారథ్యంలోని కూటమి సర్కార్ సూపర్ సిక్స్ పథకాల అమలులో భాగంగా ఏడాదికి మూడు వంట గ్యాస్ సిలిండర్లు అంఇంచే పథకానికి శ్రీకారం చుట్టనుందని అన్నారు. ఈ పథకం అమలుకు ఏడాదికి సుమారు రూ.3 వేల కోట్లు ఖర్చు అవుతుందని తెలిపారు. రాష్ట్రంలో 1.40 కోట్ల తెల్లరేషన్ కార్డులు ఉన్నాయని.. అర్హత ఉన్న ప్రతీ కుటుంబానికీ ఈ లబ్ది చేకూరేలా ఈ నెల 23న నిర్వహించనున్న మంత్రివర్గ సమావేశంలో విధి విధానాలను ఖరారు చేయనున్నామని తెలిపారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఇచ్చిన హామీలు అమలు చేయాలనే దిశగా ప్రభుత్వం ముందడు వెస్తోందని మనోహర్ చెప్పారు. దీంతో... దీపావళి పర్వదినం రోజు చంద్రబాబు ఏపీలోని మహిళలకు గుడ్ న్యూస్ చెప్పినట్లే, పండుగ కానుక ఇచ్చినట్లే అనే కామెంట్లు వినిపిస్తున్నాయి. ఇదే క్రమంలో.. మిగిలిన సూపర్ సిక్స్ హామీలను కూడా ఈ ఏడాదిలో అమలుచేసేయాలని కోరుకుంటున్నారు ఏపీ ప్రజానికం!!

### పేదల ఆకలి తీర్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**జగ్గంపేట, విశ్వంవాయిస్ న్యూస్ :** స్థానిక కాకినాడ రోడ్‌లో గల ఎన్టీఆర్ విగ్రహం ప్రతి సోమవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత అన్నా క్యాంటీన్ ఈ సోమవారం గండేపల్లి మండలం గండేపల్లి గ్రామానికి చెందిన స్వర్గీయ యిప్పర్ల బాబురావు (బాబ్జి) జ్ఞాపకార్థం వారి కుమారుడు తెలుగుదేశం పార్టీ యూనిట్ ఇన్చార్జి యిప్పర్ల సురేష్ ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ ప్రారంభించి పేదలకు అన్నం వడ్డించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా దాతల సహకారంతో జగ్గంపేట ఎన్టీఆర్ విగ్రహ వద్ద ప్రతి సోమవారం అన్న క్యాంటీన్ ఏర్పాటుచేసి సుధీర ప్రాంతాల నుంచి సంతకు వచ్చే పేదలకు ఉచితంగా భోజనం అందిస్తున్నామని ఈ సోమవారం యిప్పర్ల సురేష్ ఆర్థిక సహాయంతో పేదలకు అన్నదానం నిర్వహించమని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, ఎంపీపీ అత్తులూరి నాగబాబు, దాపర్తి సీతారామయ్య,గండేపల్లి సొసైటీ అధ్యక్షులు కేతిన వెంకన్న చౌదరి (బాబి) విప్పర్ల వీర్రాజు, సుంకపల్లి రమేష్, ఉప్పలపాట్టి గోపాల్, బోళ్ల సతీష్, అక్కిన ధర్మరాజు, వేములకొండ జోగారావు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు ఉచిత బస్సు హామీ

మేరకు సోమవారం స్థానిక ఆర్టీసీ బస్ కాంప్లెక్స్ ప్రాంగణంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ టీకే విశ్వేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇంటింటికి డప్పు కొట్టి సూపర్ సిక్స్ పథకాలు ఇస్తామని నమ్మబలికి తీరా అందులో ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని ఆరోపించారు. సూపర్ సిక్స్ మోసమని ధ్వజమెత్తారు. స్త్రీ శక్తి పథకం కింద ప్రతి మహిళకు రూ 1500, బడికెళ్ళే ప్రతి పిల్లలకు ప్రతి విద్యార్థికి రూ 15వేలు, నిరుద్యోగ యువతకు నెలకు 3000 వేలు ఇస్తామని సూపర్ సిక్స్ లో ఇచ్చిన హామీలను ఏం చేశారని ప్రశ్నించారు. ఉచిత గ్యాస్ సిలిండర్ల హామీ ఎప్పుడు అమలవుతుందని ప్రశ్నించారు. ఎన్నికలకు ముందు వాలంటీర్లకు పదివేల జీతం పెంచుతామని చెప్పిన కూటమి పార్టీలు అందుకు విరుద్ధంగా వాలంటీర్ల వ్యవస్థనే తొలగించడం మోసం కాదా అని ప్రశ్నించారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రతి నియోజకవర్గం నుంచి వెయ్యి పోస్టు కార్డుల ఉద్యమానికి శ్రీకారం చుడతామని వెల్లడించారు. పీసీసీ అధికార ప్రతినిధి అమర్ జహా బేగ్ మాట్లాడుతూ ఎన్డీయే కూటమి మద్యం పై చూపే మక్కువను మహిళల ఉచిత బస్సు సౌకర్యంపై చూపడం లేదని ఆక్షేపించారు. ఉచిత ఇసుక అని ప్రకటించిన కూటమి ప్రభుత్వం వెంటనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని అమలు చేసి తన హామీని నిలబెట్టు కోవాలని డిమాండ్ చేశారు. సూపర్ సిక్స్ దేవుడెరుగు, కనీసం సింగిల్ రన్ కూడా ఈ ప్రభుత్వం చేయలేక పోతోందని ఆక్షేపించారు. ఈ సందర్భంగా ఆందోళన కారులు పల్లె వెలుగు బస్సులను కొంత సేపు ఆపు చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ జనరల్ సెక్రటరీ అరుణకుమారి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు మోత శారద, నగర కాంగ్రెస్ అధ్యక్షులు బాలే పల్లి మురళీధర్, డాక్టర్ వడయార్, పట్నాల శ్రీనివాస్,డాక్టర్ వై.శ్రీనివాస్, బిల్డర్ చిన్న,చింతాడ వెంకటేశ్వర రావు,బత్తిన చంద్రరావు, వై.సత్యనారాయణ,జాలా నటరాజు, సాకా పుల్లా రావు, ముప్పిడి శ్రీను, కొండా శ్రీను, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## 26న ఆర్ట్స్ కళాశాలలో మెగా జాబ్‌మేళా

### యువతకు ఉద్యోగకల్పన,చెడు వ్యసనాలకు దూరంగా ఉంచడమే లక్ష్యంగా... ఇది నేను సొంతంగా ఏర్పాటు చేస్తున్నాను

### రాజమండ్రిని ఐ.టి.హబ్‌గా తీర్చిదిద్దుతా.. ఉచిత ఇసుకపై వైకాపా దుష్ప్రచార తగదు.. ఒక్కోహామీ అమలు చేసుకు వస్తున్న కూటమి ప్రభుత్వం

### దీపావళి నుంచి మూడు ఉచిత సిలెండర్లు.. మాజీ ఎంపీ భరత్ కమీషన్ల కక్కుర్తిపై విచారణ జరుగుతుంది.. వైసీపీ రక్తచరిత్ర కలిగిన పార్టీ

### ఎంపీ పురందేశ్వరి అన్నీ చూసుకుంటారు.. మీడియాతో రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:

యువతను చెడు వ్యసనాలకు దూరంగాఉంచి, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈనెల 26 న ఆర్ట్స్ కళాశాల ఆవరణలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) చెప్పారు. తిలక్ రోడ్డులోని తన కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజమండ్రి ఘన చరిత్ర కలిగిన నగరాన్ని గత 5 సంవత్సరాలుగా డ్రగ్స్ , క్రైమ్ కు అడ్డాగా,రాజధానిగా వైయస్ఆర్ సీపీ నాయకులు మార్చేసారని విమర్శించారు. నిరుద్యోగం అత్యధికంగా ఉన్న రాష్ట్రంగా గత అయిదు సంవత్సరాలలో ఏపీ ఉందని వారికి ఉద్యోగ కల్పన కల్పించి, భవిష్యత్తు తీర్చిదిద్దాలన్నదే ఎన్డీయే కూటమి లక్ష్యమన్నారు. మీ భద్రత మా బాధ్యత అనే పేరుతో కార్యక్రమాలు చేపట్టి క్రైమ్, డ్రగ్స్ కి అలవాటుపడిన యువతను గుర్తించి వారిని మంచి మార్గంలోకి మళ్ళీంచేందుకు, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. ఐటి హబ్ గా రాజమండ్రి తీర్చిదిద్దాలని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చాను. దానిని నిలబెట్టుకోవడానికి కృషిచేస్తున్నానని అందులో భాగంగా తన ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని తెలిపారు. జాబ్ మేళా లో విద్య అర్హత మేరకు ఉద్యోగ కల్పన కల్పిస్తారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని యువత ముందుకు రావాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు కోరారు. ఇది ఒక అడుగు మాత్రమే, ఇంకా 4 ఏళ్లు ఉన్నాయి. ఉద్యోగ కల్పన ద్వారా వారి భవిష్యత్తు మార్చేందుకు కృషి చేస్తానని చెప్పారు. కూటమి అధికారంలోకి వచ్చి నాలుగు నెలలైంది. ఇప్పటికే ఉచిత ఇసుక, పింఛన్లు పెంచాము, అన్న క్యాంటీన్ తెరిచాము, ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు చేశాం, సూపర్ 6 లో హామీలు కాకుండా అమలు చేస్తున్నామని, దీపావళి నుంచి దీపం పథకంలో మూడు గ్యాస్ సిలిండర్లు ఉచిత పంపిణీ ప్రారంభమవుతోందని వివరించారు. మేం అమలు చేసిన వాటిపై వైయస్ఆర్ సీపీ ఎందుకు దృష్టిపెట్టడం లేదని ప్రశ్నించారు. ఒక్కొక్క హామీ నెరవేర్చుకుంటూ వస్తామని స్పష్టం చేశారు. 11 సీట్లతో ప్రజలు జగన్ ని ఎందుకు కూర్చోబెట్టారో ఇంతవరకు ఆత్మ పరిశీలన చేసుకోలేదు కానీ మాపై విమర్శలా అని మండిపడ్డారు. వైయస్ఆర్ సీపీ రక్త చరిత్ర కలిగిన పార్టీ అని రోజుకు ఒక వైఎస్ఆర్సీపీ నాయకుడి నేరచరిత్ర అంశం తెరపైకి వస్తోందన్నారు. గత ప్రభుత్వంలో రాజమండ్రిలో జరిగిన కమిషన్ కక్కుర్తి పనులు అంశం పక్కనపెట్టలేదని 25 శాతం కమీషన్లపై విచారణ జరుపిస్తామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చెప్పారు. టెండర్ ప్రాసెస్ లో ఉండగా రద్దు చెయ్యడం కుదరదని అందుకే పోలవరం నిర్మాణం చేస్తున్న మెగా ఇంజనీరింగ్ సంస్థను రద్దు చెయ్యలేదని వివరణ ఇచ్చారు.రెడ్ బుక్ అమలవుతుంది. కానీ కక్షపూరితంగా కాదని, కార్యకర్తల ఆవేదనలు గుర్తున్నాయి, తప్పు చేసిన వారు చట్టప్రకారం శిక్ష అనుభవిస్తారని వ్యాఖ్యానించారు. కూటమిలో మూడు పార్టీలు కలిసి ఉన్నప్పుడు, చిన్న చిన్న విభేదాలు సర్వసాధారణం, అవన్నీ తాత్కాలికం. అంతా కలిసే ముందుకు వెళుతున్నామని చెప్పారు. ఇసుక ఉచితంగా ఇస్తున్నాము, కానీ రవాణ చార్జీలు అధికంగా ఉన్నాయని వైయస్ఆర్ సీపీ దుష్ప్రచారం చేస్తోంది. సీనరేజ్ రద్దు చేశాం కాబట్టి అందరికీ త్వరలో ఇసుక అందుబాటులో వస్తుందన్నారు. రాజమండ్రి సిటీ నియోజకవర్గం పరిధిలో ఒకే ఇసుక ర్యాంపు ఉందని ఇక్కడ ఎమ్మెల్యేగా తాను అవినీతికి పాల్పడే అవకాశంకాని, జోక్యం చేసుకొనే పరిస్థితి

కాని లేదన్నారు. రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక కృషి చేస్తున్నామని, మెడికల్ కళాశాలలో పరికరాలు, మౌలిక సదుపాయాలు కల్పించేందుకు రూ. 80 కోట్ల నుంచిరూ. 90 కోట్లువస్తున్నా యని, అనాటమీ ప్రొఫెసర్ నియమితుల య్యారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు తెలిపారు. రాజమండ్రి నగరపాలక సంస్థ ఎన్నికలు అధిష్టానం నిర్ణయం మేరకు జరుగుతాయని, ఈ విషయంలో తనకు మరో ఎమ్మెల్యేకు మధ్య ఎలాంటి మనస్పర్థలు తలెత్తే అవకాశం లేదన్నారు. ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలుగా ఉన్నందున అంతా చూసుకోవలసి వస్తోందని, అయినా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మెగా జాబ్ మేళా కరపత్రం ఆవిష్కరించారు. విలేకరుల సమావేశంలో రాజమండ్రి పార్లమెంట్ డాక్టర్స్ సెల్ అధ్యక్షులు యాళ్ల ప్రదీప్, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్కా దేవివరప్రసాద్, ఉమా మార్కండేయ స్వామి ఆలయం మాజీ చైర్మన్ యిన్నమూరి దీపు, టీడీపీ నగర కమిటీ కోశాధికారి శెట్టి జగదీష్, తెలుగు యువత నగర అధ్యక్షులు ఉర్లాంకల లోకేష్, తెలుగు యువత రాజమండ్రి పార్లమెంట్ కమిటీ ఉపాధ్యక్షులు చింతపల్లి నాని, తెలుగు యువత నాయకులు మునిని బాబూరావు, నగర ఎస్సీ సెల్ అధ్యక్షులు చాపల చిన్న రాజు, టిఎన్ఎస్ఎఫ్ నగర కమిటీ అధ్యక్షులు సాయి దీపక్ తదితరులు పాల్గొన్నారు.



# హర్యానా గవర్నర్ కు తప్పిన ప్రమాదం

**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్** హైదరాబాద్ నుండి ఢిల్లీ బయలుదేరిన హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, శంషాబాద్ విమానాశ్రయానికి వెళ్తుండగా, ప్రమాదం సంభవించింది, ఆదివారం రాత్రి హైదరాబాద్ నుంచి ఢిల్లీకి వెళ్లడానికి శంషాబాద్ విమానాశ్రయానికి బయలుదేరారు. మార్గమధ్యంలో హఠాత్తుగా ఓ కారు కాన్వాయ్ మధ్యలోకి దూసుకు వచ్చింది.

ఆస మయంలో తన కాన్వాయ్ వెనుక వస్తున్న మరో వ్యక్తి కారు కాన్వాయ్ ని ఓవర్టేక్ చేయబోయి సడన్ బ్రేక్ వేశాడు. దీంతో గవర్నర్ బండారు దత్తాత్రేయ కారు ముందుకు వెళ్ళిపోయింది. కా న్వాయ్ లోని మిగిలిన రెండు కార్లు, ఒక అంబులెన్స్ ఒకదాని నొకటి ఢీకొనడంతో కార్లు ధ్వం సమయ్యాయి.

# సారా బట్టి పై పోలీసులు దాడి

**కాకినాడ, విశ్వంవాయిస్ న్యూస్** కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం గెద్దనాపల్లి గ్రామంలో ఏలూరు కాలవ గట్టును ఆనుకుని రహస్యంగా సారాబట్టి నిర్వహిస్తున్నట్లు కిర్లంపూడి ఎస్సై సతీష్ కుమార్ కు వచ్చిన సమాచారం మేరకు తన సిబ్బందితో దాడులు నిర్వహించారు. పెద్దాపురం డి.ఎస్.పి శ్రీహరి రాజు ఆదేశాల మేరకు, జగ్గంపేట సిఐ వైర్ కే శ్రీనివాస్ ఆధ్వర్యంలో, కిర్లంపూడి ఎస్సై తన సిబ్బందితో కలిసి సోమవారం ఉదయం లైవ్ సారా బట్టిపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో సుమారు 500 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు.

## ఎడిటర్ వాయిస్

# పొంచి వున్న ప్రమాదం

అంతర్జాతీయంగా, జాతీయంగా, ప్రాంతీయంగా నిర్దిష్ట సంవత్సర కాలంలో పేదరిక స్థాయిని నిర్ధారించటానికి, ఆకలి తీరు తెన్నులు కొలవడానికి ప్రపంచ ఆకలి సూచీ (జి.హెచ్.ఐ) ఒక ముఖ్యమైన ప్రామాణికంగా పరిగణిస్తున్నారు. ప్రంపచవ్యాప్తంగా ఆకలిని తగ్గించేందుకు చర్యలు చేపట్టాలనే లక్ష్యంతో ఈ నివేదిక రూపొందిస్తారు. ఆహారం సరిపడినంతగా దొరకకపోవడం, మొత్తం జనాభాలో పోషకాహార లేమితో ఉన్న జనాభా ప్రాతిపదికన నిర్ధారించే పోషకాహార లోపం (అండర్ నరిష్మెంట్), 5 సంవత్సరాలలోపు పిల్లలలో ఎత్తుకు తగ్గ బరువు లేకపోవడం (చైల్డ్ స్టంటింగ్), 5 సంవత్సరాల లోపు పిల్లలలో తీవ్రమైన పోషకాహార లేమి వల్ల వయసుకు తగిన ఎత్తు లేకపోవడం (చైల్డ్ వేస్టింగ్), 5 సంవత్సరాలలోపు వారిలో పోషకాహార లేమి వలన, అనారోగ్యకర వాతావరణం వలన జరుగుతున్న శిశు మరణాలు వంటి నాలుగు కీలక సూచికలను కొలమానంగా తీసుకుని 'ప్రపంచ ఆకలి సూచీ'ని లెక్కిస్తారు. 127 దేశాలను పరిగణనలోకి తీసుకుంటే 27.3 హంగర్ స్కోరుతో భారతదేశం 105వ స్థానంలో నిలిచింది. గ్లోబల్ హంగర్ ఇండెక్స్ నివేదిక ప్రకారం ఆకలి ప్రమాదకర స్థాయిలో ఉన్న 41 దేశాల జాబితాలో భారతదేశం చేరటం శోచనీయం. ప్రపంచ ఆకలి సూచీలో భారతదేశం తర్వాత ఉగాండా, మొజాంబిక్, జింబాబ్వే, పాకిస్తాన్, నైజీరియా, సూడాన్, జాంబియా వంటి 22 దేశాలు మాత్రమే ఉండడం గమనార్హం. భారత దేశానికి పొరుగు దేశాలైన చైనా (4), శ్రీలంక (56), నేపాల్ (68), బంగ్లాదేశ్ (84) ర్యాంకులతో మనకంటే ముందు నిలిచాయి. గ్లోబల్ హంగర్ ఇండెక్స్ నివేదిక వెల్లడించిన వివరాల ప్రకారం 36 దేశాలు అత్యంత ప్రమాదకర స్థాయిలోను, 6 దేశాలు ఆకలి తీవ్రతతోనూ ఉన్నాయి. నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే 2019-2021కి సంబంధించి ప్రభుత్వం ఇచ్చిన గణాం కాలలో చైల్డ్ వేస్టింగ్ 19.3 శాతంగా, చైల్డ్ స్టంటింగ్ 35.5 శాతంగా ఉంది.

ఎడిటర్ : కె. [illegible]కుమార్

# అక్టోబర్ 26 నుండి అధ్యాత్మిక యాత్రకు శ్రీకారం

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో వారాంతంలో ప్రముఖ అధ్యాత్మిక దేవాలయాలు, పంచారామ క్షేత్రాలు సందర్శించేలా ఒక రోజు టూర్ ప్యాకేజీకి పర్యాటక శాఖ సన్నాహాలు చేస్తుందని వెల్లడించిన రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్
అసెంబ్లీలో శాసనసభ్యుల సూచనల మేరకు ప్రణాళిక సిద్ధం చేశామని పేర్కొన్న మంత్రి కందుల దుర్గేష్
భక్తులకు అధ్యాత్మిక సాంత్వనను అందించేందుకు 6 పుణ్య క్షేత్రాలతో అధ్యాత్మిక యాత్ర
కోరుకొండ, అన్నవరం, పిఠాపురం, సామర్లకోట, ద్రాక్షారామం, వాడపల్లి ఆలయాలను కలుపుతూ ప్రతి శనివారం అందుబాటులో బస్సులు.. పర్యాటకుల రద్దీ, డిమాండ్ దృష్ట్యా ఆదివారం కూడా బస్సులు ఏర్పాటు చేసే యోచన..
రాజమహేంద్రవరం సరస్వతీ ఘాట్ వద్ద టూరిజం శాఖకు సంబంధించిన ఇన్ఫర్మేషన్ అండ్ రిజర్వేషన్ కౌంటర్ కార్యాలయం (ఐఆర్ఓ) వద్ద ఉదయం 6 గం.లకు బస్సులు ప్రారంభం.. రాత్రి 7.30 కి ముగియనున్న ప్రయాణం..
మంత్రి కందుల దుర్గేష్, ఏపీటీడీసీ ఛైర్మన్ నూకసాని బాలాజీ, టూరిజం శాఖ ఉన్నతాధికారులు, బోర్డ్ డైరెక్టర్ల చేతుల మీదుగా త్వరలోనే బస్సులు ప్రారంభం
ఎద్దలకు రూ.1,000, 3-10 ఏళ్ల వయస్సు గల చిన్నారులకు రూ. 800 టికెట్.. ప్రకృతి రమణీయత, అధ్యాత్మిక కలయికగా ఉన్న టూర్ ప్యాకేజీని యాత్రికులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరిన మంత్రి దుర్గేష్

**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్** యాత్రికుల హృదయాలకు, మనస్సులకు అధ్యాత్మిక సాంత్వనను అందించేందుకు రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఒక రోజు అధ్యాత్మిక ప్రయాణ పర్యాటక ప్యాకేజీని అక్టోబర్ 26న ప్రారంభించబోతున్నామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల సందర్భంగా శాసనసభలో పలువురు ఎమ్మెల్యేల సూచనల మేరకు వారాంతంలో ఉమ్మడి తూర్పుగోదావరిలో ప్రఖ్యాత పుణ్యక్షేత్రాలు, పంచారామ క్షేత్రాలను కలిపేలా ఒక రోజు టూర్ ప్యాకేజీకి ప్రణాళిక రూపొందించామని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. ఏపీటీడీసీ ఆధ్వర్యంలో ఈ మేరకు మంత్రి కందుల దుర్గేష్, ఛైర్మన్ నూకసాని బాలాజీ, టూరిజం శాఖ ఉన్నతాధికారులు, బోర్డ్ డైరెక్టర్ల చేతుల మీదుగా బస్సులు ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ టూర్ ప్యాకేజీ వివరాలను వివరించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ పర్యాటకానికి ముఖద్వారమైన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో తొలుత అత్యంత ప్రసిద్ధి చెందిన పురాతన క్షేత్రమైన కోరుకొండ స్వయం భూ శ్రీ లక్ష్మీ నర్సింహాస్వామి దేవస్థానం దర్శించిన అనంతరం రత్నగిరి కొండపై వెలిసి భక్తుల కోరికలు తీరుస్తూ కొంగు బంగారంగా నిలిచిన అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవాలయ దర్శనం, ఆ తర్వాత పితృముక్తి క్షేత్రంగా, పాదగయ తీర్థంగా పేరొందిన పిఠాపురం శ్రీ కుక్కుటేశ్వరస్వామి ఆలయం దర్శించిన పిమ్మట విశాలమైన ప్రాకారాలతో, చాళక్యుల శిల్పకళా నైపుణ్యంతో అలరారుతూ పంచారామ క్షేత్రాల్లో ఒకటైన సామర్లకోటలోని శ్రీ చాళుక్య కుమారరామ శ్రీ భీమేశ్వరస్వామి ఆలయాన్ని యాత్రికులు దర్శిం చుకొంటారని తెలిపారు. సామర్లకోట దేవాలయంలో మధ్యాహ్నం అన్న ప్రసాదాలు స్వీకరించిన అనంతరం అత్యంత ప్రాచీన మహి మాన్విత శివ లింగ క్షేత్రం ద్రాక్షా రామంలోని భీమేశ్వరస్వామి ఆలయాన్ని యాత్రికులు సందర్శిస్తారని తెలిపారు. ఆ తర్వాత కోనసీమ తిరుపతిగా, ఏడు శనివారాల వెంకన్న దేవుడిగా భక్తులచే కీర్తి పొంది విశేషంగా ఆకట్టుకుంటున్న వాడపల్లి వెంకటేశ్వరస్వామి దేవాలయాన్ని యాత్రికులు సందర్శించేలా ఒక రోజు టూర్ ప్యాకేజీని నిర్ణయించామని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. అక్టోబర్ 26 నుండి బస్సులు పర్యాటకులకు అందుబాటులోకి రానున్నాయని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. రాజమహేంద్రవరంలోని సరస్వతీ ఘాట్ వద్ద పర్యాటక శాఖకు సంబంధించిన ఇన్ఫర్మేషన్ అండ్ రిజర్వేషన్ కౌంటర్ కార్యాలయం (ఐఆర్ఓ) వద్ద ప్రతి శనివారం ఉదయం 6 గంటలకు బయలుదేరే పర్యాటకుల బస్సు కోరుకొండ, అన్నవరం, పిఠాపురం, సామర్లకోట, ద్రాక్షారామం, వాడపల్లి ఆలయాల మీదుగా రాత్రి 7.00 గంటలకు రాజమహేంద్రవరంలోని హేవలాక్ బ్రిడ్జి దగ్గర పుష్కర్ ఘాట్ కు చేరుకుంటుందన్నారు. అక్కడే పవిత్ర గోదావరి నదికి కన్నుల పండువగా హారతి ఇచ్చే ప్రాంతంలో మంత్ర ముగ్ధ దృశ్యాలను భక్తులు తిలకించేలా ఏర్పాట్లు ఉంటాయన్నారు. భక్తులు అధ్యాత్మిక ప్రపంచంలో మునిగి తేలేలా కార్యక్రమం పూర్తయిన అనంతరం 7.30 గంటలకు తిరిగి రాజ మహేంద్రవరంలోని ఏపీటీడీసీకి చెందిన ఇన్ఫర్మేషన్ అండ్ రిజర్వేషన్ కౌంటర్ కార్యాలయం వద్దకు భక్తులను చేరవేస్తామన్నారు. ఇంతటితో యాత్ర సమాప్తమవుతుందన్నారు. వివరాలకు యాత్రికులు ఐఆర్ఓను సంప్రదించాలని తెలిపారు. 18 మంది సీటింగ్ సామర్థ్యంతో బయలుదేరే బస్సు

ఆద్యంతం ప్రకృతి రమణీయత దృశ్యాల నడుమ ప్ర యాణించేలా ప్రణాళిక రూపొందించామని మంత్రి దుర్గేష్ తెలిపారు. టూరిజం శాఖ ఆధ్వర్యంలో ప్రవేశపెడుతున్న ఈ అధ్యాత్మిక యాత్ర భక్తులకు మానసికోల్లాసాన్ని కలిగించి అధ్యాత్మిక భావనను పెంచుతుందని భావిస్తున్నామని మంత్రి కందుల దుర్గేష్ అభిప్రాయపడ్డారు. ఈ మేరకు పర్యాటక శాఖ సన్నాహాలు చేస్తుందని వెల్లడించారు. భక్తుల కోరిక మేరకు 18 మంది సమూహంతో పర్యాటక శాఖను సంప్రదిస్తే ప్రయా ణం ఏర్పాటు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. పెద్దలకు రూ. 1000, 3-10 ఏళ్లలోపు చిన్నారులకు రూ.800 టూర్ ఛార్జీగా నిర్ణ యించామన్నారు. ప్రకృతి రమణీయత, అధ్యాత్మిక కలయికతో కూడిన టూర్ ప్యాకేజీని యాత్రికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కందుల దుర్గేష్ కోరారు. అధ్యాత్మిక భావంతో పాటు సాంస్కృతిక, చారిత్రాత్మిక ప్రదేశాలకు మరింత వెలుగులు అద్దడమే టూర్ ప్యాకేజీ ముఖ్యోద్దేశమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు.

# గుర్ల గ్రామంలో అతిసారంపై డిప్యూటీ సీఎం చర్యలు

## చంపావతి నదిపై ఉన్న రక్షిత మంచినీటి పంప్ హౌస్ పరిశీలన

**విజయనగరం, విశ్వంవాయిస్ న్యూస్** ఇటీవల విజయనగరం జిల్లా గుర్ల గ్రామంలో ప్రబలిన అతిసారం కారణంగా పలువురు ఆసుపత్రి పాలయిన సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రామాన్ని సందర్శించారు. నెల్లిమర్ల ఆర్ఎస్ రైల్వే స్టేషన్ సమీపంలో చంపావతి నది పై ఉన్న రక్షిత మంచి నీటి పథకం పంపింగ్ హౌస్ ను పరిశీలించారు. అతిసారం ప్రబలిన గుర్ల గ్రామంతో పాటు పరిసర గ్రామాలకు ఈ పంపింగ్ హౌస్ నుంచే నీటి సరఫరా అవుతుందని అధికారులు తెలియజేశారు. నీటి శుద్ధి ప్రక్రియ, రక్షిత మంచి నీరు సమీప గ్రామాలకు అందుతున్న తీరును అధికారులు వివరించారు. నీటి కాలుష్యం ఎక్కడ అవుతుంది అన్న దానిపై పవన్ కళ్యాణ్ ఆరా తీశారు. నీటి శుద్ధి విషయంలో జాగ్రత్తలు పాటించాలని రక్షిత మంచి నీటి సరఫరా శాఖ అధికారులకు, జల వనరుల శాఖ అధికారులకు పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. పాతకా లం నాటి ఫిల్టర్ బెడ్లు, మంచి నీటి సరఫరా వ్యవస్థ మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, వాటికి అవసరమైన మరమ్మతులకు ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. తాగునీటి సరఫరా విషయంలో ఏ మాత్రం అలసత్వం వహించవద్దని స్పష్టం చేశారు గ్రామీణులకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని చెప్పారు. నిధుల కొరత లేదని, అవసరమైతే కేంద్ర ప్రభుత్వ పథకాల నిధులు వినియోగించుకుని గ్రామీణలకు స్వచ్ఛమైన తాగునీరు అందించే ఏర్పాట్లు చేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

నీటి కాలుష్యాన్ని గల కారణాలు తెలుసుకోవాలని, దాని నివారణకు శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులకు చెప్పారు. తాగునీటి కాలుష్యానికి గల కారణాలను నివేదిక రూపంలో తెలియ జేయాలని ఆదేశించారు.

## శ్రీ చైతన్య జూనియర్ కళాశాల క్యాంపస్

# ఏవో పై హత్యాయత్నం

కళాశాల ఎంపీసీ విద్యార్థి ఏవో ను
కత్తితో పొడిచి చంపడానికి యత్నం
ఏవో పరిస్థితి విషమించడంతో
వెంటనే తిరుపతి రుయాకు తరలించిన వైనం

**తిరుపతి, విశ్వంవాయిస్ న్యూస్** తిరుపతి జిల్లాలోని వసుందర నగర్లో ఉన్న శ్రీచైతన్య జూనియర్ కాలేజీ క్యాంపస్ ఏవో వెంకట రమణ పై ఆదివారం రాత్రి అదే కళాశాలలో ఎంపీసీ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి అస్లాం కత్తితో గొంతులో కుర్చీ హత్యాయత్నంకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాలు. జిల్లాలోని పుంగనూరు నియోజకవర్గం, సోమల మండలం, అడసుపల్లికి చెందిన వెంకటరమణ(52), తిరుపతి శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో క్యాంపస్ ఏవోగా పనిచేస్తున్నాడు. ఆదివారం రాత్రి అనుమానం వచ్చి ఏవో విద్యార్థుల బ్యాగులు తనిఖీచేస్తుండగా, పీలేరుకు చెందిన అస్లాం అనే ఎంపీసీ విద్యార్థి ఏవో గొంతులో కత్తితో పొడిచి చంపడానికి ప్రయత్నించాడు. తీవ్రంగా గాయపడిన ఏవో ను సహచర సిబ్బంది వెంటనే తిరుపతి రుయాకు తరలించారు

ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు కాలేజీకి చేరుకొని విచారణ చేస్తున్నారు.

# "పోలీస్ అమరవీరులకు నివాళి"



**విజయవాడ, విశ్వంవాయిస్ న్యూస్** పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ డైరెక్టర్ జనరల్ Dr. త్రివిక్రమ్ వర్మ IPS వారి ఆదేశములు మేరకు ఇన్స్పెక్టర్ జనరల్ బివి రామి రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ ఆచార్య నాగార్జున యూనివర్సిటీ నందు అధి కారులు, సిబ్బంది అమరవీరులకు రెండు నిమిషములు మౌనం పాటిస్తూ నివాళులు అర్పించిన్నారు. ఈ సందర్భంగా విజయవాడ జోన్ ఎస్పీఎఫ్ కమాండెంట్ శ్రీ ముద్దాడ శంకర్రావు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పోలీస్ సిబ్బంది చేసే త్యాగాలు మరువలేనివని, సిబ్బంది సేవలను ప్రతి ఒక్కరు గుర్తు పెట్టుకోవాలని, వ్యక్తిగత జీవితం కంటే తమ విధులకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తారాని తెలిపినారు.

నాటి మీ మహోన్నత త్యాగాలు
OPPO A74 5G

# "పల్లె పండుగ" వారోత్సవాలు

పెదపూడి మండలంలో సీసీ రోడ్లు శంకుస్థాపనలు చేసిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి- అక్టోబర్ 14 నుండి 20 వరకు "పల్లె పండుగ" వారోత్సవాలు

**అనపర్తి, విశ్వంవాయిస్ న్యూస్** అన పర్తి నియోజకవర్గానికి సంబం ధించి దాదాపుగా 14 కోట్ల రూపాయలతో సీసీ రోడ్లుకు శంకుస్థాపనలు. పెదపూడి మండలం సంబంధించి 3.49 కొట్లు రూపాయలతో సీసీ రోడ్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు. అనపర్తి నియోజకవర్గం పెదపూడి మండలం పైన, వేంద్ర, సంపర, శహపురం, కైకవోలు, పెదపూడి, కరకు దురులలో సీసీ రోడ్ల అభివృద్ధి పనులకు కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామ కృష్ణారెడ్డి.

ఈ కార్యక్ర మంలో అనపర్తి నియోజకవర్గ NDA నాయకులు, పెదపూడి మండల NDA నాయకులు,తెలుగు మహిళలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా ర్యాలీ

**ప్రకాశం, విశ్వంవాయిస్ న్యూస్** ప్రకాశం జిల్లా. మార్కాపురం పటణంలో పోలీసుల అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని సీఐ పి సుబ్బారావు ఆధ్వర్యంలో మార్కాపురం సర్కిల్ పరిధిలోని పోలీసులు సిబ్బందితో కలిసి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. పోలీసుల త్యాగ ఫలాలని గుర్తు చేసుకుంటూ వారికి నివాళులు అర్పిస్తూ ర్యాలీ నిర్వహించినట్లు సీఐ పి సుబ్బారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతి నిధులు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల విద్యార్థులు, ఎన్సిసి విద్యార్థులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విశ్వం వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...
కాకినాడ తూర్పు గోదావరి డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ
మంగళవారం / అక్టోబర్/22/2024
www.viswam voice.com

# పోలీసు అమరవీరుల త్యాగాలు మరవలేనివి

### కలెక్టర్ పి.ప్రశాంతి, ఎస్పి డీ నరసింహ కిషోర్

**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా అసువులు బాసిన పోలీసు అమరవీరుల స్మారక స్థూపం వద్ద పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి,జిల్లా ఎస్పీ డి.నరసింహ కిషోర్. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా పోలీసు కార్యాలయంలో వద్ద ఏర్పాటు చేసిన అమరవీరుల స్థూపం వద్ద జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్, జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు,విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించి అంజలి ఘటించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ దేశ సార్వ భౌమాధికారాన్ని, దేశ పౌరులకు రాజ్యాంగం కల్పించిన ప్రజాస్వామ్యాన్ని రక్షించడంలో పోలీసులు ప్రదర్శించిన త్యాగాలను స్మరించుకునే రోజు అని తెలియజేశారు. పోలీసు శాఖలో ఉద్యోగం స్వీకరించిన నాటి నుండి ప్రమాదకరమైన ఘటనలు ఎదుర్కొంటూ దేనికి కూడా జడవకుండా,బెదరకుండా విధుల్లో బాధ్యత వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. దేశ రక్షణలో సైనికులు, సమాజ రక్షణలో పోలీసులు తీసుకున్న ఈ ఉద్యోగ బాధ్యత ప్రజల ధన, మాన ప్రాణాల రక్షణలో కీలకం అన్నారు. అసువులు బాసిన కూడా వారిని రక్షించే గొప్ప ధైర్యము కలిగినటువంటి పోలీస్ వృత్తి అన్నారు.పోలీసు శాఖలో పని చేసే ప్రతి అధికారి,సిబ్బంది తన కోసం కాకుండా ప్రజల కోసమే పని చెయ్యాల్సి ఉంటుందన్నారు. ప్రజా శ్రేయస్సు కోసం,మేము ఉన్నాము అనే భరోసా సమాజానికి కలిగేటట్టుగా విధి నిర్వహణలో వారు ఎందరికో సహాయ సహకారాలు అందచేస్తున్న తీరుకి కలక్టర్ మనస్ఫూర్తిగా అభినందించారు. ఎస్పీ డి నరసింహా కిషోర్ మాట్లాడుతూ 1959లో లద్దాఖ్‌లో ఇండియా చైనా బోర్డర్ వద్ద చైనీస్ ట్రూప్ అంబుష్ చేయగా ఆ కాల్పుల్లో 10 మంది భారత జవానులను మృతి చెందడంతో దేశవ్యాప్తంగా ప్రతి ఏటా అక్టోబర్ 21న పోలీసుల అమరవీరుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలియచేసారు.దేశవ్యాప్తంగా ఏడాది కాలంలో 214 మంది పోలీసులు అమరవీరులైనారు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇద్దరు (నరేంద్ర, గణేష్) పోలీసు సిబ్బంది విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించి అమరవీరులైనా రు.ఈరోజు నుంచి వచ్చే 11 రోజుల పాటు పోలీస్ అమరవీరుల సంస్కరణ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తామని అన్నారు. అలాగే పోలీసు కుటుంబాల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తామని, పోలీసు డిపార్ట్మెంట్ వారికి ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఈ సందర్బంగా ఎస్పీ హామీ ఇచ్చారు. అమరవీరుల పవిత్ర ఆత్మ శాంతించాలని దేశంలో విధి నిర్వహణలో మరణించి నటువంటి కుటుంబాలకు ప్రగాఢమైన సానుభూతిని తెలియజేశారు. అనంతరం పి. శ్రీదేవి,ప్రకాష్ నగర్ పోలీస్ స్టేషన్ తూర్పుగోదావరి జిల్లా పోలీస్ విభాగంలో విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణంగా మరణించగా ఆమె భర్త శేషు ప్రసాద్ కు అడిషనల్ కార్పస్ ఫండ్ క్రింద లక్ష రూపాయలు, ఆదరణ పథకం కింద లక్ష రూపాయలు, ఫ్లాగ్ ఫండ్ కింద 25 వేల రూపాయల చెక్కులను జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ చేతుల మీదుగా అందజేసినారు. అలాగే వి. శ్రీనివాసరావు జిల్లా (ఏఆర్) విభాగంలో పనిచేస్తూ అనారోగ్య కారణాల రీత్యా మరణించడంతో ఆయన భార్య నాగమణి కి అడిషనల్ కార్పస్ ఫండ్ కింద రావలసిన లక్ష రూపాయల చెక్కును జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ చేతుల మీదుగా అందజేసినారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్ని రాముడు,మున్సిపల్ కమీషనర్ కేతన్ గార్గ్, అడిషనల్ ఎస్పీ(లా అండ్ ఆర్డర్) అల్లూరి వెంకట సుబ్బరాజు ఇన్స్పెక్టర్( ఎస్ బి) అనసూరి శ్రీనివాసరావు , డిఎస్పీలు,సిఐలు,ఆర్ ఐ లు, ఎస్సైలు మరియు సిబ్బంది హాజరై పోలీసు అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించి, స్థూపం వద్ద పుష్పాంజలి ఘటించారు.

# శ్రీశ్రీశ్రీ విజయదుర్గ అమ్మవారి ఆలయంలో భారీ అన్నసమర్పణ

### బాక్స్ ప్రసాద్ ఆధ్వర్యంలో 5వేల మంది భక్తులు అమ్మవారి ప్రసాదం స్వీకరణ

### అమ్మవారికి దర్శించుకున్న మంత్రి కందుల దుర్గేష్

### మంత్రి సమక్షంలో అభిమానులు బాక్స్ ప్రసాద్ జన్మదిన వేడుకలు

**రాజమహేంద్రవరం రూరల్, విశ్వంవాయిస్ న్యూస్ :** ఆజగన్మాత చల్లని ఆశీస్సులు ప్రజలందరిపై నిండుగా ఉండాలని అందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో తులతుగాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేష్ ఆకాంక్షించారు. స్థానిక స్వరాజ్యనగర్ శ్రీ శ్రీ శ్రీ విజయ దుర్గ అమ్మవారి ఆలయం వద్ద కమిటీ గౌరవ అధ్యక్షుడు బాక్స్ ప్రసాద్ ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమం జరిగింది.మంత్రి కందుల దుర్గేష్ అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించిన అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రతీ ఏటా అమ్మవారి ఆలయం వద్ద మాజీ డిప్యూటీ మేయర్, కార్మిక నాయకుడు, ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు బాక్స్ ప్రసాద్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున 5 వేల మందికి అన్నదానం చేయడం అభినందనీయవ న్నారు. అమ్మవారి కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు. అనంతరం బాక్స్ ప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేయించి తినిపించారు. ఆయన భవిష్యత్తులో మరిన్ని మంచి కార్యక్రమాలు చేపట్టాలని, రాజకీయంగా ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. బాక్స్ ప్రసాద్ మాట్లాడుతూ గత 12 ఏళ్లుగా ఇక్కడ ఉత్సవాలు చేస్తున్నామని, రోజుకొక అలంకారంతో పూజలు విశేషంగా జరిపిస్తున్నామన్నారు. కోరిన కోర్కెలు తీర్చే తల్లిగా కనకదుర్గమ్మ గుర్తింపు పొందారన్నారు. ప్రముఖ న్యాయవాది గొందేశి శ్రీనివాసులు రెడ్డి, టీడీపీ నాయకుడు నల్లం శ్రీను, బ్రహ్మానందరెడ్డి, కమిటీ ప్రెసిడెంట్ వాసంశెట్టి బుజ్జి, వైస్ ప్రెసిడెంట్ పిల్లి నాగేశ్వరరావు, సెక్రటరీ గొన్నూరి సురేష్, జాయింట్ సెక్రెటరీ గుల్ల గణేష్, ట్రెజరర్ పెచ్చెట్టి శ్రీనివాసరావు, జాయింట్ ట్రెజరర్ గూడూరి శ్రీనివాస్, సభ్యులు గుత్తుల కిషోర్, మట్టపర్తి సత్యనారాయణ, కే.నాగేశ్వరరావు ఎం.రఘురాం,షేక్ కరిముల్లాష్, పి.సతీష్, ఆంజనేయులు, గౌరవ సలహాదారులు జూపూడి చిన్నారి, పితాని పట్టాభి,ఆటో యూనియన్ దాసు తదితరులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా సత్తమ్మ అమ్మవారి నూతన ఆలయ విగ్రహ ప్రతిష్ట

### ముఖ్య అతిథిగా హాజరైన జగ్గంపేట జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్

**జగ్గంపేట, విశ్వంవాయిస్ న్యూస్ :** జగ్గంపేట శివారు రామవరం వెళ్లే జాతీయ రహదారి పై వెలసి యున్న శ్రీ సత్తెమ్మ అమ్మ వారి నూతన ఆలయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. గత మూడు రోజుల నుంచి తాళ మేళలతో హెూమాలు నిర్వహించి సోమవారం విగ్రహాన్ని ఆవిష్కరించారు. గ్రామానికి చెందిన యర్రా వెంక ట్రావు-రాజ్యలక్ష్మి, వెంకట సోమి నాయుడి- విశాలి దంపతుల సహకా రంతో నిర్మించిన ఆలయంలో అమ్మవారి ప్రతిష్ట అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి జగ్గంపేట జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ పాల్గొని అమ్మ వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భం గా ఆలయ అర్చకులు ముత్య వేణు గోపాల కృష్ణ మాట్లాడుతూ గత 70 సంవత్సరాల క్రితం అమ్మ వారు ఈ ప్రదేశం లో వెలసి యున్నారని అప్పటి నుంచి కూడా అమ్మ వారు ప్రజలను కాపాడుకుంటూ వస్తున్నారని ఆయన తెలిపారు. అదే విధంగా గత 3 రోజుల నుంచి భక్తులకు సుమారు 3 వేల మందికి అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు శ్రీను మాట్లాడుతూ అమ్మ వారి అనుగ్రహం అందరికీ ఉండాలని, ఆలయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం లో పాలు పంచుకున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. సందర్భంగా బిజెపి స్టేట్ ప్రెసిడెంట్ యువ మోర్చా నాయకులు మిట్ట వంశీకృష్ణ పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రసాదాలు స్వీకరించారు. దీనిలో భాగంగానే వంశీకృష్ణను జగ్గంపేట నియోజకవర్గం బిజెపి నాయకులు దాట్ల కృష్ణ వర్మ సాలువతో సత్కరించారు.

# అమలాపురంలో ఘనంగా పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం

### పోలీసుల త్యాగాలు మరువలేనివి : జిల్లా కలెక్టర్ అర్ మహేష్ కుమార్

**అమలాపురం టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** అమలాపురం అక్టోబర్ 21:రాజ్యాంగ రక్షణకై, ప్రజాస్వామ్య పరిరక్షణకై, సమాజ శ్రేయస్సుకై, అహర్నిశలు కర్తవ్యాన్ని నిర్వర్తిస్తూ. ఉగ్రవాద, తీవ్రవాద చర్యలను ఎదుర్కొంటూ, సంఘ విద్రోహ శక్తుల నుండి ప్రజల ధన, మాన, ప్రాణ రక్షణ కొరకు విధి నిర్వ హణలో అమరులైన పోలీసుల త్యాగాలు మరువ లేమని, వారిని స్మరించుకోవడం అందరి బాధ్యతని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఎర్ర వంతెన వద్ద నున్న పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు పోలీసు అమరవీ రుల సంస్మరణ దినోత్స వం నిర్వహించి అనుని త్యం అసాంఘిక శక్తులతో పోరాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ లో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ సిబ్బందికి నివాళు లర్పించి పోలీస్ అమర వీరుల సంస్మరణ దినో త్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం లో ఎన్నోశాఖలు ఉన్నప్ప టికీ పోలీస్ శాఖ విధులు అందు కు భిన్నంగా ఉండి 24 గంటలు విధినిర్వహ ణలో పోలీసులు సమాజంలో ప్రజలకు రక్షణ కల్పించడం జరుగు తుందన్నారు మూడు దశలలో పోలీస్ రక్షణ వ్యవస్థలు నిర్వహించడం జరుగుతుందని విధి నిర్వ హణలో ఉన్న పోలీసుల సమస్యల పరిష్కారానికి శాఖల సమన్వయంతో చర్యలు చేపడతామ న్నారు. అమరుల కుటుంబాలను అన్ని విధాల ఆదుకోవడం జరుగుతుందన్నారు. ఈ నెల 21న ప్రారంభమ య్యే సంస్మరణ కార్యక్ర మాలు 31న జరిగే జాతీయ ఐక్యతా దినోత్సవం రోజున ముగుస్తాయని తెలిపారు. దేశ భద్రత కోసం చేసిన త్యాగాలను సమాజంలోని ప్రతి ఒక్కరికీ అవగాహన కలిగించేందుకు 31 వరకు వరుస కార్యక్రమాలు చేప డతా రన్నారు. ఇదే సమయం లో మరణించిన పోలీసు సిబ్బంది కుటుంబాలను సీనియర్ పోలీసు అధికా రులు పరామర్శించడంతో పాటు వారికున్న సమ స్యల పరిష్కారం, బాగోగుల కోసం కృషి జరుగుతోందన్నారు. 22 నుంచి 30 వరకు అమ రులైన పోలీసుల త్యాగాలు, సమాజ హితానికి చేసిన సేవలను వివిధ మాధ్యమాల ద్వారా ప్రజలకు వివరి స్తారన్నారు 26, 27 తేదీల్లో అన్ని జిల్లా ప్రధాన కేంద్రాల్లో ఓపెన్ హౌస్ కార్యక్రమాలు ఉంటాయ న్నారు కాలేజీ, పాఠశాల విద్యార్థులు, పోలీసు సిబ్బంది, వారి పిల్లలకు వ్యాస రచన, వక్తృత్వ పో టీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. 28న జిల్లా పోలీసు ప్రధాన కార్యాల యాలు, పోలీసు హెడ్ క్వార్టర్లో పోలీసు సిబ్బం దితో పాటు సాధారణ పౌరుల కోసం మెడికల్ క్యాంపులు, ఉంటాయ న్నారు. సమాజ హితమే పోలీసుల విధన్నారు. జిల్లా ఎస్పీ బి కృష్ణారావు మాట్లాడుతూ భారత్- చైనా సరిహద్దు ప్రాంతం లో ఎత్తైన మంచు పర్వతాల మధ్యన ఉన్న వేడి నీటి బుగ్గ అమర జవానుల త్యాగాలకు ప్రతీకగా మన మధ్య నిలిచి%శీ%దన్నారు. దేశ వ్యాప్తంగా విధినిర్వహ ణలో అసువులు బాసిన పోలీ సులను స్మరిస్తూ, ప్రతి ఏడాది అక్టోబరు 21న పోలీసు అమరవీ రుల సంస్మరణ దినంగా పాటించడం ఈ పవిత్ర స్థలం నుంచే ఆరంభమైందన్నారు. దేశానికి స్వాతంత్ర్యం లభించిన ఆనంతరం పోలీసులు దేశం కోసం ప్రాణాలు అర్పించిన మొట్ట మొదటి సంఘటనని ఈ సంఘట నను స్మరిస్తూ ప్రతి సంవ త్సరం అక్టోబర్ 21న పోలీసు ఆదురవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పాటిస్తున్నారన్నారు . ప్రభుత్వం తరపున శాంతి భద్రతలను పరిరక్షించా ల్సిన గురుతరమైన బాధ్యత పోలీసు శాఖపై ఉంద న్నారు.ప్రతి ఏడాదీ అన్ని రాష్ట్రాల పోలీసు లతో కూడిన బృందం ఈ పవిత్రస్థలాన్ని సందర్శించి నివాళులు అ ర్పించడం ఆనవాయితీగా వస్తోంద న్నారు ప్రపంచమంతా నిద్రలో ఉంటే పోలీసు మేల్కొని, శాంతి భద్రతల పరిరక్షణ నిమిత్తం కాపలా కాస్తుంటారని. ఎండ, వాన, పగలు, రాత్రి అనే తేడా లేకుండా కుటుంబంతో కలిసి జరుపుకునే పండగ -పబ్బాల్ని కూడా త్యజించి, ప్రజల కోసం జీవించి, మరణించే పోలీ సులకి, అందునా ప్రాణాలని పణంగా పెట్టి ప్రజల కోసం పోలీసు చేసిన త్యాగానికి సానుభూతి, గౌరవం చూపిం చడం మనందరి బాధ్యతన్నారు పోలీసు లుగా బాధ్యత నిర్వర్తించ డానికి ముందుకు రాబో తున్న వారికి విధి నిర్వ హణలో నూతనోత్తేజాన్ని, స్ఫూర్తిని నింపడమే పోలీసు అమర వీరుల సంస్మరణదినం జరుపు కోవడంలోని ప్రధాన ఉద్దేశ్యమన్నారు. 1959 అక్టోబరు 21న డీఎస్పీ కరమ్ సింగ్ నేతృత్వంలో పంజాబ్ కు చెందిన 21 మంది సభ్యు ల బృందం సరిహద్దుల్లో విధులు నిర్వర్తిస్తుండగా, చైనా రక్షణ బలగాలు సియా చెన్ భూభాగాన్ని ఆక్రమిం చేందుకు ప్రయత్నించ డంతో సీఆర్పీఎఫ్ దళం దీటుగా ఎదురొడ్డి పోరాడిందని ఈ దాడిలో పదిమంది అమరుల య్యారని తెలిపారు విధి నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలు మరువలేమని, వారిని స్మరించుకోవడం అందరి బాధ్యతని నేరపరిశోధన, ప్రజల సంరక్షణలో పోలీసుల సేవలు ఎంతో గొప్పవని, మన కళ్ల ముందు నిత్యం ఏ కష్టం కలిగినా ముందుగా గుర్తొచ్చేది పోలీసని, వారందరికీ మర్యాద, గౌరవం, విలువ ఇవ్వా ల్సిన అవసరము%శీ%ద న్నారు. నిత్యం పోలీ సులు చేస్తున్న పోరాటాలు, వీరోచిత సాహస చర్యలను మనం చూస్తు న్నామని వీరందరూ తమ కుటుంబాన్ని, వ్యక్తిగత జీవితాలను త్యాగం చేసి దేశంలోని కోట్లాది మంది ప్రజల కోసం ఉద్యోగ నిర్వ హణలో జీవితాలను అంకితం చేస్తున్నారన్నా రు. అడ్మిన్ ఎస్పీ ప్రసాద్ దేశవ్యాప్తంగా ఈ ఏడా దిలో అమరులైన వారి పేర్లు చదువుతూ జోహా ర్లు అర్పించారు. తొలుత నూతనంగా నిర్మించిన అమర్ జవాన్ స్థూపాన్ని జిల్లా కలెక్టర్ ఎస్పీ ఆవి ష్కరించారు. చివరిగా జిల్లావ్యాప్తంగా వివిధ హెూదాలలో పనిచేస్తూ అమరులైన బి రామ చంద్ర రావు, పి సుబ్బా రెడ్డి, వి సత్యసాయి బాబా, టి బాలా జీ రాజు, కే ఏడుకొండలు లకు స్తూపం వద్ద వారి కుటుంబ సభ్యులతో కలిసి పుష్పగుచ్చాలతో నివాళులర్పించి వారు చేసిన సేవలను కొనియా డుతూ జోహార్లు అర్పించారు. దేవిధంగా అసువులు బాసిన భరత మాత ముద్దు బిడ్డలం దరికీ జోహార్లు అర్పిం చారు. అమరులైన కుటుంబాల వారికి కానుకలు జిల్లా కలెక్టర్ గారి చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, రెండవ అదనపు జిల్లా జడ్జి నరేష్, పోలీస్ శాఖ కు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మంగళవారం నాడు జాబ్ మేళా సద్వినియోగం చేసుకోండి

### జిల్లా కలెక్టర్ అర్.మహేష్‌కుమార్

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** వికాస, టెక్ లాజిక్ మరియు ది అమలాపురం డిగ్రీ కళాశాల వారి ఆద్వర్యంలో ది.22.10.2024 మంగళవారం నాడు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు వికాస జిల్లా మేనేజర్ గోళ్ళ రమేష్ తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని యువత అందరు వినియోగించుకోవాలని వారు మంగళవారం నాడు జరిగే ఇంటర్వ్యూలో ఉద్యోగం సంపాదించుకోవాలని సుమారు 17 కంపెనీల ప్రతినిధులు పాల్గొంటాయని , జిల్లా కలెక్టర్ రావిలాల మహేష్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ది అమలాపురం కళాశాల యాజమాన్యం మరియు ప్రిన్సిపాల్ పాల్గొన్నారు

## కార్మిక శాఖ మంత్రిని కలిసిన నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్

**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ కాకినాడ జిల్లా ప్రెసిడెంట్ మోసా అబ్రహాం ఆధ్వర్యంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్‌ను ఆయన క్యాంపు కార్యాలయం రామచంద్రపురంలో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ సిసి కాకినాడ జిల్లా చిల్డ్రన్స్ వింగ్ ప్రెసిడెంట్ కాసరపు సింహాద్రి,కాకినాడ జిల్లా ఎస్సీ సంక్షేమ వింగ్ ప్రెసిడెంట్ టి ఎస్ రాజు, కాకినాడ జిల్లా కోఆర్డినేటర్ ఉదయకుమార్,కాకినాడ సిటీ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్, సిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ మోజేష్ కుమార్, సిటీ సెక్రటరీ వనమాడి సుందర్,సిటీ ఎస్సీ సంక్షేమ వింగ్ ప్రెసిడెంట్ టి సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఆర్టీసీ బస్‌లు ప్రారంభించిన మంత్రి సుభాష్

**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** రామచంద్రపురం ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో రామచంద్రపురం నుండి ఇచ్ఛాపురం వయా విశాఖపట్నం వెళ్లే మూడు 40 సీట్లు గల ఆల్ట్రా డీలక్స్ బస్సులను మంత్రి సుభాష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికుల సౌకర్యార్థం రామచంద్రపురం నుంచి ఇచ్ఛాపురం వరకు మూడు 40 సీట్లు గల ఆర్టీసీ బస్సులను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ బస్సులు ఉదయం, సాయంత్రం వేళలో రామచంద్రపురం నుంచి బయలుదేరుతాయి అని తెలిపారు. అలానే రామచంద్రపురం నుంచి భద్రాచలంకి ఆర్టీసీ బస్సులు నడపాలని ప్రజల నుంచి అర్జీలు వస్తున్నాయని అందుకోసం సంబంధిత ఆర్టీసీ అధికారుల దృష్టికి తీసుకెళ్లి బస్సు సర్వీసును ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి రామచంద్రపురం వచ్చి చదువుకుంటున్న విద్యార్థులు రాత్రి సమయాలలో బస్సులు, ఆటోలు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన దృష్టికి వచ్చిన నేపథ్యంలో అతి త్వరలో వివిఎస్ఎం కాలేజీ నుంచి చుట్టుపక్కల గ్రామాలకు బస్సులు నడిచేలా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిటి ఓ శ్రీనివాసరావు, డి.ఎంభాస్కర్, విజిలెన్స్ అధికారి రామారావు, ఏఎంఎఫ్ రవిబాబు, రామచంద్రపురం డిపో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలపై ప్రత్యేక దృష్టి పెట్టండి

### జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో నీటి వినియోగదారుల సంఘాల ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై జలవనరులు రెవెన్యూ అధికారులు ప్రత్యేక ఫోకస్ పెట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ నుండి 22 మండలాల తాసిల్దార్లు మరియు ఆర్డీవోలు జల వనరుల శాఖ ఇంజనీర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వ హించి నీటి వినియోగదారుల సంఘాల ఎన్నికల నిర్వహణ ప్రక్రియపై దిశా నిర్దేశం చేశారు ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలు మేరకు జిల్లాలో నీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లాలో సెంట్రల్ డెల్టా, తూర్పు డెల్టా, ఆయకట్టు కింద ప్రాదేశిక డిస్ట్రిబ్యూటరీ సంఘాలు నీటి వినియోగదారుల సంఘాలు ఉన్నాయని, దీనికి సంబంధించి ప్రాదేశిక నియోజకవర్గం వారీగా సర్వే నెంబర్లను అనుసరించి రైతులు వివరాల ఎన్నికల జాబితా సిద్ధం చేయాలన్నారు. జాబితా తయారీలో ఏవైనా సందేహాలు ఉన్నట్ల యితే సంబంధిత జల వనరుల శాఖ ఇంజనీర్లు ద్వారా నివృత్తి చేసుకోవాలని రెవెన్యూ సిబ్బందిని సూచించారు అదేవిధంగా సెంట్రల్ డెల్టా, తూర్పు డెల్టా ఆయకట్టు కింద నీటి వినియోగ దారుల సంఘాల ఎన్నికల నిర్వహణకు అవసరమైన ప్రాదేశిక నియోజకవర్గం పరిధి నిర్ణయించేందుకు ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు సమ న్వయంతో తగు చర్యలు చేపట్టాల న్నారు. ఇందుకు మండల స్థాయిలో అధికారులను సమన్వయం చేసు కుంటూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన గడువు లోపు జిల్లాలో నీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు కృషి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అధికారులకు సూచించారు ప్రతి మండలానికి అధీకృత అధికారిగా ఉప తాసిల్దార్‌ను నియమించాలని, ఎన్నికల అధికారిగా జల వనరుల శాఖ ఇంజనీర్లను నియమించాలన్నారు పోలింగ్ అధికారులు సహాయ పోలింగ్ అధికారులుగా సచివాలయ పరిధిలోని ఇసుక పాలసీ, ధాన్యం కొనుగోలు, విధులు కేటాయించని సచివాలయం సిబ్బందినీ నియమించాలని సూచించారు. ఏ ఒక్క ఉద్యోగికి రెండు మూడు బాధ్యతలు అప్పగించరాదని ఆమె స్పష్టం చేశారు ఈ యొక్క జాబితాలను సంబంధిత మండల తాసిల్దార్‌లకు పంపడం జరుగుతుందని ఈ ప్రతిపాదిత జాబితా లను క్షుణ్ణంగా పరిశీలించి ఏవైనా చిన్న చిన్న మార్పులు చేయాల్సి ఉన్నట్లయితే కలెక్టరేట్లోని కోఆర్డినేషన్ సెక్షన్ ద్వారా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమం లోజిల్లా రెవెన్యూ అధికారి ఎం వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ పరిపాలన అధికారి కే కాశీ విశ్వేశ్వరరావు, జలవనుల శాఖ ఇంజనీరు,బి శ్రీనివాస రావు, కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మహిషాసుర మర్దిని విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో మెట్ల



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం నియోజకవర్గం, ఉప్పలగుప్తం మండలం, చల్లపల్లి గ్రామం శ్రీ శ్రీ శ్రీ మహిషాసుర మర్దిని దేవి అమ్మవారి ఆలయ పునః ప్రతిష్ట, విగ్రహ, శిలా విగ్రహ మహా సంప్రోక్షం, ముఖం మండపం ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమానికి హాజరై అమ్మవారి దివ్య దర్శనం చేసుకొని అన్నప్రసాదం స్వీకరించిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు.

ఈ కార్యక్రమంలో అమలాపురం మున్సిపల్ కౌన్సిలర్ బొర్రా వెంకటేశ్వరరావు, మాజీ కౌన్సిలర్ దున్నాల దుర్గ, ఎంపీపీ బొర్రా ఈశ్వరరావు, దున్నాల శ్రీను, దిలీఫ్, దొరబాబు, నరేష్, అమలాపురం నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు, గ్రామ వాస్తవ్యులు గొల్లకోటి చిన్నా, నిమ్మకాయల రాజా, గొల్లకోటి ఆదిబాబు మరియు ముమ్మిడివరం టీడీపీ నాయకులు తాడి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి పల్లె పండుగ కార్యక్రమం

### గుండెపూడి పల్లె పండుగలో ఎమ్మెల్యే అయితబత్తుల ఆనందరావు

**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లవరం మండలం గుండెపుడి గ్రామంలో సోమవారం పల్లె పండుగ కార్యక్రమంలో అమలాపురం ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనంద రావు పాల్గొని సిసి రోడ్ల శంకుస్థాపన మరియు ఎన్ఆర్జిఎస్ నిధులు ఎలా ఉపయో గించుకోవాలి ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్‌తో మరి యు ఉపాధి కూలీలతో చర్చించారు. ప్రతి ఒక్కరికి జాబ్ కార్డు ఉండాలని ఆదేశించారు. ప్రస్తుతం వర్షాలు అధికంగా ఉండటం వలన వైరల్ ఫీవర్ లు, డెంగీ ఫీవర్ లు ఎక్కువగా ఉన్నాయని ఆశ వర్కర్ లు గ్రామం లో అందరికి అందుబాటులో ఉండి వైద్య సేవలు మరింత విస్తృతం చేయాలని చర్చించి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అల్లవరం మండల తెలుగుదేశం మండల ప్రెసిడెంట్ దెందుకూరి సత్తిబాబు రాజు, గ్రామ కమిటీ అధ్యక్షుడు వేగిరాజు వెంకటరాజు, గుంటూరు వెంకటరాజు (బాల), పోతుల సుభాష్ చంద్రబోస్, ఎంపీటీసీ మాకే కృష్ణమూర్తి, ఎక్స్ సర్పంచ్ పోతుల నాగలక్ష్మి అప్పారావు, పోతుల నరసయ్య, పెనుమత్స గాంధీ రాజు, టిడిపి కార్యకర్తలు జనసేన కార్యకర్తలు అధిక పాల్గొన్నారు.

## గ్రామాల్లో ప్రజలకు ఏ అనారోగ్యం వచ్చిన స్పందించే పీఎంపీలే

### - పీఎంపీలకు వైద్య విజ్ఞాన అవగాహన సదస్సు

**నిడదవోలు, విశ్వం వాయిస్ న్యూస్:** కమ్యూనిటీ పారామెడిక్స్ మరియు ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ది పీఎంపీ అసోసియేషన్) నిడదవోలు,కొవ్వూరు మండలాల ఆధ్వర్యంలో వైద్య విజ్ఞాన అవగాహన సదస్సు ఆదివారం నిడదవోలు ఆనంద్ ఇన్ కాన్ఫరెన్స్ హాల్ నందు మండల అధ్యక్షులు పోతుల సత్య వరప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రాజమండ్రికి చెందిన లిటిల్ స్టార్స్ అండ్ షి ఆసుపత్రికి చెందిన వైద్యులు డాక్టర్ సౌభాగ్య లక్ష్మీ హాజరై మాట్లాడుతూ మహిళలు ఇబ్బందులు పడే గర్భకోశ వ్యాధులను ఏవిధంగా గుర్తించాలి, చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ప్రకాష్ మాట్లాడుతూ సీజనల్‌గా చిన్న పిల్లల్లో వచ్చే వైరల్ జ్వరాలు గురించి వివరించారు, ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పాండ్రాకుల వీర వెంకట సత్యనారాయణ,కోశాధికారి పేరూరిధాన శంకరం, సీహెచ్ సత్యనారాయణ మూర్తి, తోరం వీరు వెంకట్రావు గోవిందరావు శ్రీనివాస్ కృష్ణారావు సురేష్ సూర్యకుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం చేసిన మాయ పాస్టర్ షాలేము రాజు

### - లబోదిబోమంటున్న బాధితులు
### - జిల్లా ఎస్పీ, కలెక్టర్‌కి ఫిర్యాదు

**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** గల్ఫ్ దేశాలలో ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం చేసిన ఘటన అల్లవరం మండలం లో ఆలస్యం గా వెలుగులోకి వచ్చింది. వివరలలోకి వెళ్లగా అల్లవరం మండలం కోమరిగిపట్నం గ్రామానికి చెందిన ఆకుల షాలేము రాజు స్థానికం గా విశ్వాసుల ప్రార్థన మందిరం సంఘాన్ని పెట్టి చర్చి నడిపిస్తు ఉంటాడు. ఇది ఇలా ఉండగా ఈ చర్చి ముసుగులో ప్రజలను,సంఘస్తులను నమ్మించి ఇజ్రాయెల్ దేశానికి పంపిస్తానని అక్కడకి వెళితే మీ బ్రతుకులు మారతాయని చెప్పడం తో ఆశ పడిన సంఘస్తులు పాస్టర్ మాయ మాటలు నమ్మి 31 మంది బాధితులు సుమారు ఒక కోటి 50 లక్షలు రూపాయలు ఇచ్చా మని ఏప్పటికి ఇజ్రాయెల్ పంపించకపోవడం తో బాధితులు పాస్టర్ ని నీలాదీయగా చంపేస్తాను అని బెదిరిస్తున్నాడని మమ్మల్ని మోసం చేసి పారిపోయాడని సోమవారం జిల్లా ఎస్పీ, కలెక్టర్ లకు ఫిర్యాదు చేసారు. బాధితులు మాట్లాడుతూ షాలేము రాజు ఒక మోసగాడని అతనని పట్టుకుని మాకు డబ్బులు ఇప్పించి న్యాయం చేయాలని కోరుతున్నారు. ఈ విషయం పై అధికారులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాలి.

## సూపర్ సిక్స్ పథకాలు ఏమైనాయి 'కొండేటి'

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** సోమవారం ఉదయం అమలాపురం ప్రెస్ క్లబ్ లో అమలాపురం కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ నాయకుల కార్యకర్తల సమావేశం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు కొండేటి చిట్టిబాబు అధ్యక్షతన జరిగినది. చిట్టిబాబు ఈ సమావేశంలో మాట్లాడుతూ అక్టోబర్ 26వ తారీఖున ఉదయం 10 గంటలకు విజయవాడ పిసిసి ఆఫీసులో పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల తో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా నాయకులతో సమావేశం ఉందని అందరూ తప్పకుండా హాజరు కావాలని అన్నారు. అలాగే కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం లేదని ఒక్క పెన్షన్ తప్ప మిగతా హామీలన్నీ హామీలు గానే ఉన్నాయని కొండేటి అన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్ష హెూదా కాంగ్రెస్ పార్టీ పోషిస్తుందని ఎమ్మెల్యేలు ఎంపీలు ఉన్న వైఎస్ఆర్సిపి ప్రభుత్వ కూటమి వైఫల్యాలను విమర్శించడం లేదని ప్రజల తరఫున కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తున్నదని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఈ రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని వైయస్ షర్మిల ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని అన్నారు. సమావేశ అనంతరం నాయకులందరూ అమలాపురం ఆర్టీసీ బస్టాండ్ వద్దకు వెళ్లి పల్లె వెలుగు బస్సులో ఉన్న మహిళలను కలుసుకొని మహిళలచే ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి పోస్ట్ కార్డు ద్వారా ఉచిత బస్సు హామీ వెంటనే అమలు చేయాలని మహిళ ప్రయాణికులు చే ఉత్తరాలు రాయించారు. మహిళలతో బస్సులో కూర్చుని ఉచితపస్సు హామీ వెంటనే అమలు చేయాలని నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి ఉపాధ్యక్షులు కొత్తూరు శ్రీనివాస్, అమలాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ అయితాబత్తుల సుభాషిణి, అమలాపురం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంటెద్దు బాబి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముశిని రామకృష్ణ కుడుపూడి శ్రీనివాస్, యార్లగడ్డ రవీంద్ర, గెడ్డం సురేష్ బాబు, మాచవరపు శివన్నారాయణ, దేవరపల్లి రాజేంద్ర బాబు, షకీలా, రాయుడు వెంకట రమణ, సాధనాల చిన సత్యనారాయణ, బి ఏ జె డబ్ల్యూ రెడ్డి బాబు, సత్తి సత్తిబాబు, జోగి అర్జున్ రావు, పులుసుగంటి ప్రకాష్, మొల్లేటి వెంకటేశ్వరరావు, ఏలేశ్వరం రాధాకృష్ణ ,రక్కాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రైతు, కౌలు రైతుల సమస్యలు పరిష్కరించాలి

రాజోలు జిల్లాలో కౌలు రైతుల సమస్యలు పరిష్కరించాలని, ప్రభుత్వం పెట్టుబడి సహాయం రూ.20 వేలు ఇవ్వాలని, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పీతల రామచంద్రరావు అన్నారు. సోమవారం కౌలు రైతుల సంఘం ఆధ్వర్యంలో తహాశీల్దారు ఎన్ఎస్ఎస్.ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. కౌలు రైతులకు ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతుసంఘం ఉపాధ్యక్షుడు టి.ఉదయ భాస్కర్, తాడి శ్రీరామ్మూర్తి, కె.శ్రీనురెడ్డి, వై.శ్రీరాములు, జి.వెంకటరమణ, ఎ.రాజశేఖర్ పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల సమస్యలు పరిష్కరించాలి

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** ముమ్మిడివరం డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాల సమస్యలపై స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ నల్ల వీర వెంకట సత్యనారాయణ ఆధ్వర్యంలో అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ బాలయోగికి, మరియు జిల్లా కలెక్టర్‌ను కలిసి పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. పాఠశాలలో 600 మంది విద్యార్థినీలు చదువుతున్నారని కనీసం మౌలిక వసతులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయనకు వివరించారు. పాఠశాలలో స్కూల్ ప్రాంగణం లోతట్టుగా ఉండడంతో తుప్పలు, పిచ్చి మొక్కలు పెరిగి విష సర్పాలతో భయాందోళనకు గురవుతున్నారని ఆయనకు తెలిపారు. పాఠశాలకు క్రీడా ప్రాంగణం అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి విజ్ఞప్తి చేశారు. విద్యార్థినీలకు త్రాగునీరు అవసరమైన ఆర్వో ప్లాంట్లు తక్షణం అందుబాటులోకి తీసుకు రావాలని కోరారు. స్కూల్ ప్రాంగణం చుట్టూ ఉన్న ప్రహరీ గోడను ఎత్తు చేయాలని, చుట్టూ ఎల్ఈడి లైట్లు ఏర్పాటు చేయాలని కోరారు. పాఠశాలకు డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వల్ల తీవ్ర దుర్గంధంగా మారిందని వివరించారు.

స్కూల్ ప్రహరీని పాల్గొని ఆక్రమణలు తొలగించాలని పలు సమస్యలను ఎంపీ హరీష్ బాలయోగి దృష్టికి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమస్యలపై జిల్లా కలెక్టర్ స్పందించి వారం రోజుల్లో ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ టీంను గురుకుల పాఠశాలకు పంపించడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఎంపీ హరీష్ బాలయోగి సమస్య లపై స్పందించి అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దాకే సత్తిబాబు, పినిపే దివ్యభారతి, ఎన్. హైమావతి, లంక వరప్రసాద్, బీర అన్నవరం, ఎం.వి.సూర్జం, మాజీ చైర్మన్ వడ్డి శ్యాం ప్రసాద్, సిహెచ్ సుధీర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### ఏఎస్‌డిఏస్ సంస్థ మరియు పోలీస్ వారి ఆధ్వర్యంలో

## నిత్యావసర సరుకులు పంపిణి

**కూనవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా, కూనవరం మండలంలోని శబరి కొత్తగూడెం గ్రామంలో ఏఎస్ డిఏస్ సంస్థ ఆదర్వ్యంలో ఎస్ ఐ లతా శ్రీ చేతుల మీదుగా నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. సుమారు 150 కుటుంబాలకు ఒక్కొక్క కిట్ రూ 1200 విలవ చేసే నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ పంపిణీలో ఏఎస్‌డిఏస్ డైరక్టర్ గాంధీ బాబు,సర్పంచ్ భద్రమ్మ, వికలాంగుల కో ఆర్డినేటర్ రవి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఆలయ అభివృద్ధికి విరాళం

**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** మండలంలోని సర్పవరం శ్రీ భావనారాయణ స్వామి దేవస్థానం ఆలయాభివృద్ధికి రూ. 4.50 లక్షలు విరాళం ఏం గ్రీన్ ఇండియా ప్రవైట్ లిమిటెడ్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ సి.హెచ్.అనిల్‌కుమార్ సోమవారం ఆలయ ఈవో (గ్రేడ్ -1) మాచిరాజు లక్ష్మి నారాయణకు అందించారు. ఆలయ అర్చకులు కంపెనీ ప్రతినిధులకు ఆలయ మర్యాదలతో స్వామి వారి దర్శనం చేయించి ఆశీర్వాదాలు అందజేశారు. భావనారాయణ స్వామి ఆలయ అభివృద్ధికి తోడ్పాటు కోసం విరాళం అందించిన ఏం ఇండియా కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్‌కు కృతజ్ఞతలను ఆలయ ఈవో లక్ష్మీనారాయణ తెలియచేసారు. కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

### సి.పి.ఎం పార్టీ మహాసభలో

## కామ్రేడ్ అమరులకు ఘన నివాళి

**కూనవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా, కూనవరంలో 13వ శాఖ మహాసభ అమర జీవులు కామ్రేడ్ నల్లమటి కృష్ణ... మొగదాల చిట్టిబాబు ప్రాంగణంలో జెండా సీనియర్ శాఖ సభ్యులు గడ్డిపాటి షణ్ముఖరావు ఆవిష్కరించినారు అమరులకు ఘన నివాళి సంతాపం ప్రకటించడం జరిగినది గత మూడు సంవత్సరాల కాలంగా కూనవరం శాఖ ప్రజా సమస్యల పరిష్కారముకై పోలవరం నిర్వాసితుల సమస్యల పరిష్కారముకై బడుగు బలహీన వర్గాల కార్మిక కర్షక రైతు అనేక సమస్యలపై నిరంతర పోరాటాలతో ముందుకు సాగుతూ ఈరోజు జరిగిన శాఖ మహాసభలో శాఖ సభ్యుల ఏకగ్రీవ తీర్మానంతో కొండ ఈశ్వర్లని ఎన్నుకోవడం జరిగినది. ఈ మహాసభ తీర్మానంలో కూనవరం మండలం పోలవరం నిర్వాసితులకు ప్రతి ఒక్కరికి, ప్రతి కుటుంబము నకు న్యాయం జరిగే వరకు,గౌరవప్రదంగా ప్రభుత్వం ప్రతి ఒక్క కుటుంబం నకు పూర్తి నష్ట పరిహారం ఇచ్చి న్యాయం చేయాలనీ, ఇప్పటికే 41 కాంటూరు పూర్తి అయిన కూనవరం గ్రామాన్ని ప్రభుత్వం ప్రయారిటీ గ్రామంగా చూపి అరకురా నష్టపరిహారాలతో సాగనంపాలనే ప్రయత్నం సిపిఎం పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని తెలిపారు. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరరావు మాట్లాడుతూ 18 సంవత్సరాల వచ్చిన యువత యువకులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని తీర్మానం చేయడం జరిగినది తెలిపారు. ఈ మహాసభలో సీనియర్ నాయకుడు తలగానే నాగరాజు మండల కార్యదర్శి పాయం సీతారామయ్య తాళ్లూరి శ్రీనివాసరావు గడ్డిపాటి షణ్ముఖరావు నోముల సత్యనారాయణ బొజ్జ సుధారాణి, తదితరులు పాల్గొన్నారు.

## నమ్మకమే పాత్రికేయుల ఐక్యతకు పునాది

### - శంఖవరం ప్రెస్ క్లబ్ ఎన్నిక ఏకగ్రీవం

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** పాత్రికేయులు అందరి మధ్య పరస్పర ఉండే నమ్మకమే వారి ఐక్యతకు పునాది అని సీనియర్ పాత్రికేయులు జక్కల నాగ సత్యనారాయణ పేర్కొన్నారు. పాత్రికేయ వృత్తిలో ఒకరి పట్ల మరొకరికి నమ్మకం ఖచ్చితంగా ఉండాలని ఆయన సూచించారు. దాదాపు దశాబ్దం కాలం తర్వాత కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం గొంధి కొత్తపల్లి పంచాయతీ శివారు నల్లకొండమ్మ తల్లి గుడి వద్ద "ది శంఖవరం ప్రెస్ క్లబ్" నూతన కార్యవర్గం ఎన్నికలు ఆదివారం ప్రశాంత వాతావరణంలో పచ్చని ప్రకృతి ఒడిలో ఏకగ్రీవంగా జరిగాయి. దీనికి ముందు "ది శంఖవరం ప్రెస్ క్లబ్" పాలక వర్గం పునర్నిర్మాణ ఆవశ్యకత, సభ్యుల అభిప్రాయాల స్వీకరణకు గొంధి కొత్తపల్లి స్థానికుడు, షాడో సర్పంచ్, "సాక్షి" దినపత్రిక విలేకరి ఈగల రవికుమార్ అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ పాత్రికేయుడు జక్కలనాగసత్యనారాయణ మాట్లాడు. పరస్పరం నమ్మకం లేనప్పుడు అందరి మధ్య ఐక్యత సాధ్యం కాదని, భవిష్యత్తులో కూడా ఐక్యత కొనసాగుతుందని చెప్ప లేమని గడచిన పదేళ్ల అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఖరాఖండీగా చెప్పారు. ఐనప్పటికీ మిగతా సభ్యులు అందరితో పాటుగ తాను కూడా ప్రెస్ క్లబ్ లో మునుపటి మాదిరిగానే యధావిధిగా కొనసాగుతా నన్నారు. తాను గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో ఆ పార్టీ ప్రభుత్వానికి 100 శాతం కొమ్ము కాస్తూ వార్తలు రాసానని, ఇప్పుడు అధికార తెలుగు దేశం పార్టీ ప్రభుత్వానికి 90 శాతం కొమ్ము కాస్తూ వార్తలను రాస్తున్నానన్నారు. వార్తలను ఇలాగే రాయాలని కాని, అలా రాయకూడదని గాని మిగతా విలేకరులను తానో సీనియర్ పాత్రికేయుడుగా నిర్దేశించనని చెప్పారు. గతంలో ప్రెస్ క్లబ్ పాలకవర్గం భాధ్యతలను నిర్వర్తించిన పాత్రికేయులకు ఈ దఫా ఎన్నికల్లో తిరిగి అవకాశం ఇవ్వకుండా కొత్త (యువ) తరానికి అవకాశం ఇచ్చి ప్రోత్సహిద్దామని తన నిశ్చిత అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. పాత్రికేయుల సంక్షేమం, అభివృద్ధిపై చర్చ, పాలక వర్గం విధివిధానాలు ఖరారు, నియమ నిబంధనల రూపకల్పన అనంతరం ప్రెస్ క్లబ్ కొత్త పాలకవర్గం ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. గౌరవ అధ్యక్షు డుగా జక్కల నాగసత్యనారాయణ, అధ్యక్షుడుగా కేళంగి హరినాథ్, ఉపాధ్యక్షులుగా యండమూరి వెంకట్రావు (బాబి), బత్తిన తాతాజీ, కార్యదర్శిగా గుండ్ర శివగణేష్, సహాయ కార్యదర్శులుగా రేలంగి దొరబాబు, దూది సూర్యకుమార్, కోశాధికారిగా గొర్లి నాగేశ్వరరావు, సలహా దారుగా బోట్ల లోవరాజు, క్లబ్ సభ్యులుగా పులి రాధాకృష్ణ, దాసరి శ్రీనివాసరావు, నెల్లిపూడి కృష్ణ, ఈగల రవికుమార్, కోలా చంద్రరావు, నక్కా గంగా నాగేశ్వర్రావు, ఉరుకుట్టి వెంకటరమణ, ఉయ్యూరి వీరవెంకటసత్య నారాయణ (గణపతి), నక్కా శ్రీనివాసరావు, బైరా రామారావు, సకిరెడ్డి గోవింద్, గునపర్తి అపురూప్, పర్వత రామకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. కొత్త అధ్యక్షుడు కేళంగి హరినాథ్‌కు మిగతా పాలకవర్గం పూలమాలను వేసి ఘనంగా సత్కరించి తమ అభిమానాన్ని ప్రకటించుకుంది. మొత్తం 22 మంది పాత్రికేయులకు గాను వివిధ అనివార్య కారణాల వల్ల గణపతి, వెంకటరమణ, రామకృష్ణ ఈ ఎన్నికల కార్యక్రమానికి హాజరు కాలేకపోయారు.

### వైసీపీ కార్యకర్త కుటుంబానికి

## మాజీ ఎమ్మెల్యే పరామర్శ

- సర్వేశ్వరరావు కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత
- కార్యకర్తల కుటుంబాలకు పార్టీ అండగా ఉంటుంది
- వైసిపి మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి

**ఎటపాక, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం ఎటపాక మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త, నాయకులు పప్పుల సర్వేశ్వరరావు ఇటీవల ఆకస్మాత్తుగా మరణించారు. ఈ క్రమంలో సర్వేశ్వరరావు కుటుంబాన్ని సోమవారం వైసిపి మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కల్పించి, ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి మాట్లాడుతూ కార్యకర్తల కుటుంబాలకు వైసీపీ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి కురినాల వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి దామెర్ల రేవతి, ఎస్సీ సెల్ జిల్లా సహాయ కార్యదర్శి మోతుకూరి రాంప్రసాద్, నెల్లిపాక ఎంపీటీసీ బూరం అంజలి, మహిళా నాయకురాలు నాగలక్ష్మి, వైసిపి జిల్లా నాయకులు కాక వెంకటేశ్వర్లు , ఎటపాక వైసిపి వార్డ్ మెంబెర్ గుమ్మడి నాగమణి , కన్నాయిగూడెం వైసిపి నాయకులు చల్లా మణి, ఎటపాక మహిళా నాయకురాలు గజ్జల లక్ష్మి, గజ్జల జయమ్మ, వెన్నా విమల, పుట్టి ధనలక్ష్మి, దేగల సుధాకర్, బర్ల లక్ష్మణరావు, పుట్టి సంపత్, కట్టా ఓంకార్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### పేగ పంచాయితీలో రెగ్యులర్, విఆర్ఓ,

## సెక్రటరీలను నియమించాలి

**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్ :** చింతూరు మండలం పేగా పంచాయతీలో సెక్రటరీ మరియు విఆర్ఓ లేని కారణంగా ప్రజలు తమ సమస్యలను ఎవరికి చెప్పాలో అర్థం కానీ స్థితిలో ఉన్నారు అని పేగ పంచాయితి యూత్ కమిటీ సభ్యులు శ్రీను సోడే ఆవేదన వ్యక్తంచేశారు గత 2020 సంవత్సరం నుండి 2023 సంవత్సరం వరకు ఈశ్వర్ సెక్రటరీగా బాధ్యతలు తీసుకొని చురుకుగా రెగ్యులర్‌గా పంచాయితి లో ఉంటూ ముందుకు నడిపిస్తు పంచాయితిని ముందంజలో తీసుకొస్తున్న తరుణంలో అనారోగ్య కారణంగా మరణించడం జరిగింది అప్పటి నుండి ఇప్పటి వరకు ఈ పంచాయితి ప్రజలకు సెక్రటరీ ఎవరో , విఆర్ ఓ ఎవరో తెలియని అయోమయ స్థితిలో ఉన్నారు, ఇన్చార్జి సెక్రటరీ లను ,విఆర్ఓ లను పెట్టడం వారికి రెండు, మూడు పంచాయతీల బాధ్యతలు ఇస్తునందు వల్ల వారు పేగ పంచాయితి పై దృష్టిసారించలేకపోతున్నారు, పేగ పంచాయతీకి రెగ్యులర్ సెక్రటరీ, విఆర్ఓ లను నియమించాలనీ లేక పోతే సెక్రటరీ , విఆర్ఓల కోసం ప్రజలు వెతికి పని చెయ్యం చలేరన్నారు, పేగా పంచాయితి పెద్దది వెనుకబడిన ప్రాంతంగా వర్ధిస్తుంటారు కావున దృష్టి లో ఉంచి రెగ్యులర్‌గా ఉండే పంచాయితి సెక్రటరీ, విఆర్ఓలను నియమించాలని డిమాండ్ చేశారు.

## మద్యం దుకాణం ఏర్పాటుకు గ్రామసభ ఆమోదం

- నూతన మద్యం దుకాణం ప్రారంభానికి అంతా సిద్ధం - పీసా చట్ట ప్రకారం దుకాణం ఏర్పాటుకు గ్రామస్తుల అంగీకారం - ఎటపాక సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు , కార్యదర్శి పద్మావతి

**ఎటపాక, విశ్వం వాయిస్ న్యూస్ :** మండల కేంద్రంలో ఇటీవల లైసెన్స్ పొంది నూతన మద్యం దుకాణం ఏర్పాటుకు పీసా గ్రామసభ ఆమోదం కోరుతూ సోమవారం స్థానిక గ్రామ పంచాయతీ సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు అధ్యక్షతన పంచాయితీ అధికారులు గ్రామసభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎటపాక ఎంపీపీ కాక కామేశ్వరి, జడ్పిటిసి ఉబ్బ సుస్మిత , తహశీల్దార్ కారం సుబ్బారావు, చింతూరు ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సిఐ ఇంద్రజిత్, ఐటిడిపి క్లస్టర్ ఇంచార్జ్ బాచినేని శ్రీకాంత్, తెలుగు యువత డివిజన్ నాయకులు పాటి సంపత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నక్క నరసింహారావు, వార్డు మెంబర్లు కొండిపాటి శ్రీను, అలవాల వెంకట్రావు, మద్దినేని వెంకటేశ్వర్లు, ముత్తయ్య, సూర్యం, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

### ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం

## ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరులకు జోహార్లు

### ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**జగ్గంపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ అక్టోబర్ 21 పురస్కరించుకునే పోలీస్ అమరవీరుల దినోత్సవం ఎస్పి విక్రమ్ పాటిల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ పాల్గొని అమరవీరుల స్థూపం వద్ద పూలదండలతో అంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ప్రపంచమంతా నిద్రలో ఉంటే మీరు మేల్కొని శాంతి భద్రతల పరిరక్షణ కోసం ఎండా వాన సైతం లెక్కచేయకుండా పనిచేసే ప్రజల కోసం జీవించి సమాజ యోగక్షేమాల కోసం తమ ప్రాణాలను సైతం రుణప్రాయంగా విడిచిన త్యాగమూర్తు లైన పోలీస్ అమరవీరులకు జోహార్లు అర్పిస్తున్నామని ఆయన సంతాపం సందేశం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ యంత్రాంగం, కుంచె రాజా తదితరులు పాల్గొన్నారు.

### పల్లె పండుగలో భాగంగా జగ్గంపేటలో పలు అభివృద్ధి

## కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**జగ్గంపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాలలో భాగంగా జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరై ,జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్, ద్వమా పిడి అడపా వెంకటలక్ష్మిల తో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. తొలుత జగ్గంపేట గ్రామం సచివాలయం2, సచివాలయం 1, సచివాలయం 3 లలో

నిర్మించినున్న సిమెంట్ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అనంతరం సీతానగరం, గొల్లలగుంట గ్రామాలలో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డుకు,డ్రైన్ నకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ జగ్గంపేట పంచాయతీ పరిధిలో మూడు కోట్ల 28 లక్షల పనులు ప్రారంభిస్తున్నామని రెండో సచివాలయం కు ఒక కోటి 33 లక్షలు, ఒకటవ సచివాలయం కు 40 లక్షలు, మూడవ సచివాలయం కు 65 లక్షలు ఈ పంచాయతీ లో గల సీతానగరం గ్రామానికి 70 లక్షలు 5వ సచివాలయంలో గల కాపు కళ్యాణ మండపం నుండి జగన్ కాలనీకి 80 లక్షలతో రోడ్డు వేయడం జరుగుతుందని తెలియజేశారు. జగ్గంపేట మండలం గొల్లలగుంట లో 35 లక్షల తోనూ పనులు ప్రారంభిస్తున్నామని

జగ్గంపేట పంచాయతీకి డ్రైన్లు, సిమెంట్ రోడ్లు పూర్తి చేయడానికి 12 కోట్ల రూపాయలు కావాలని ఎస్టిమేట్స్ పంపించడం జరిగిందని కానీ డ్రైన్లు కు ఇంకా సాంక్షన్లు ఇవ్వడం లేదని పిడి వెంకటలక్ష్మి అన్నారు. కలెక్టర్ తొందరలోనే ఇస్తామన్నారు అని అన్నారు. జగ్గంపేట గ్రామానికి ప్రతి ఇంటికి సురక్షితమైన త్రాగు నీరు, వాడుకోవడానికి నీళ్లు వేర్వేరుగా రెండు కులాల ద్వారా ఇవ్వడం జరుగుతుందని ప్రతి ఇంటికి 2 కులాయి కలెక్షన్లు అందిస్తానని ఎమ్మెల్యే అన్నారు. పనిచేసే ప్రభుత్వం కూటమి ప్రభుత్వాన్ని ప్రజల అవసరాలు తీర్చేందుకే ఈ పల్లె పండుగ వారోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, దేవరపల్లి మూర్తి, అత్తులూరి నాగబాబు, వేములకొండ జోగారావు, బచ్చల సుధీర్, బస్వా చినబాబు, బుర్రి సత్తిబాబు, పిలా మహేష్, నాండ్ల చిరంజీవి, సూరంపాలెం బాలు, పంచాయతీరాజ్ డిఇ, జేఈ ఉమాశంకర్, నారాయణ మూర్తి ఎంపీడీవో, ఎమ్మార్వో, ఏపీవో, సిడిపిఒ పూర్ణిమ అన్ని శాఖల అధికారులు అధిక సంఖ్యలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ఇంటర్నేషనల్ క్రీడాకారుడు

## మోడెం వంశీకి అభినందనలు

- భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్

**భద్రాచలం, విశ్వం వాయిస్ న్యూస్ :** పట్టణంలోని సిటీ స్టైల్ జిమ్ కు చెందిన మోడెం వంశీ అనే ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడిని సోమవారం భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు అభినందించారు. భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జివి రామిరెడ్డిని , భద్రాద్రికొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ , కోశాధికారి మహంతి వెంకటకృష్ణాజిని కూడా అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ మోడెం వంశీ అనే నిరుపేద గిరిజన క్రీడాకారుడు మారుమూల గిరిజనప్రాంతం నుండి ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో బంగారు పతకాలు సాధించి , ఇండియాకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావడం గర్వకారణం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు భోగాల శ్రీనివాస్ రెడ్డి , జనరల్ సెక్రటరీ జివి రామిరెడ్డి , వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణప్రసాద్, మహంతి వెంకట కృష్ణాజి (సీనియర్ నేషనల్ పవర్ లిఫ్టర్), నవాబు , భీమవరపు వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### సైబర్ నేరాల పట్ల

## అప్రమత్తంగా ఉండాలి : సిఐ పెద్దిరాజు

**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** ఆధునిక పరిజ్ఞానం పెరిగిన తర్వాత సమాజంలో మోసాలు కూడా అధికమవుతున్నందున అప్రమత్తంగా ఉండాలని సర్పవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. పెద్దిరాజు పేర్కొన్నారు. స్థానిక బోట్ క్లబ్ ఉద్యానవనంలో జరిగిన అవగాహన సదస్సు ఉద్దేశించి ఆయన మాట్లాడారు. సెల్ ఫోన్లలో అవతలి వ్యక్తి ఎవరో తెలియకుండా మాట్లాడటం తరువాత మోసాలకు గురికావడం జరుగుతుందని అన్నారు. బ్యాంకు ఓటీడీలు, ఆన్లైన్ ఆర్థిక మోసాలు, జూదం, బెట్టింగ్ ,ఆన్లైన్ రుణాలు తదితర మోసాలు జరుగుతున్నందున ఎవరైనా ఫోన్ చేసి ఓటీటి చెప్పమని అడిగినా చెప్పరాదని అన్నారు. దొంగతనాలు కూడా అధికంగా జరుగుతున్నందున అప్రమత్తంగా ఉండాలన్నారు. నాలుగైదు రోజులకు మించి ఏదైనా ఊరు వెళితే స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలని అన్నారు. అదేవిధంగా చదువుకున్న పలువురు యువకులు దురలవాట్లకు లోనయ్యి వాహనాలను దొంగిలించడం, మహిళల మెడలో బంగారు వస్తువులను దొంగిలించడం చేస్తున్నందున అప్రమత్తంగా ఉండాలని అన్నారు. మైనర్లకు కార్లు, బైకులు వంటి వాహనాలు ఇవ్వరాదని అన్నారు. వాకర్స్ సంఘ అధ్యక్షులు అడబాల రత్న ప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వాకర్స్ పాల్గొన్నారు.

## శ్రీనివాస్ యాదవ్‌కు జక్కంపూడి రాజా పరామర్శ

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఈవేళ దినపత్రిక సంపాదకులు టి శ్రీనివాస్ యాదవ్ కు మాజీ ఎమ్మెల్యే, వైయస్సార్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు జక్కంపూడి రాజా ప్రగాఢ సానుభూతి తెలిపారు. శ్రీనివాస్ యాదవ్ మాతృమూర్తి తురాల సింహాచలం మృతి నేపథ్యంలో సంతాపం తెలిపారు. సోమవారం రాజమహేంద్రవరం పోస్టల్ కాలనీలోని శ్రీనివాస్ యాదవ్ ఇంటికి చేరుకున్న జక్కంపూడి రాజా స్వర్గీయ సింహాచలం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. శ్రీనివాస్ యాదవ్ ని పరామర్శించిన వారిలో కాంగ్రెస్ నాయకులు షేక్ శుభాన్ వల్లి,ఎం అశోక్, శివ ఎలమంచిలి త్రయంబక రావు,అల్లు సత్తిబాబు,పెదపాటి నానాజీ తదితరులు ఉన్నారు.

## పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం - బత్తుల

### ఘనంగా పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవం

**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రజా పరిరక్షణలో భాగంగా విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ అన్నారు. సోమవారం పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కోరుకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్య కిషోర్ ఆధ్వర్యంలో విద్యార్థులతో ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద నుండి ప్రధాన రహదారి మీదుగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు తనకాల నాగేశ్వరరావు, మేడిశెట్టి శివరాం, బదిరెడ్డి దొర, కర్రి వీర గణేష్, మద్దాల రమణ, అడ్డాల శ్రీనివాస్, మింగి లక్ష్మీనారాయణ, మేడిశెట్టి శివరాం, అడపా శ్రీనివాస్, ఎస్ఐ శ్యామ్ సుందర్, పోలీస్ సిబ్బంది, సెక్రెటరీ రమేష్ బాబు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విశ్వం వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY
తూర్పు గోదావరి జిల్లా ఎడిషన్
మంగళవారం/22/అక్టోబర్/2024
www.viswamvoice.com

## ఘనంగా రాజబాబు జయంతి

### - గోదావరి గట్టు వద్ద రాజబాబు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** నవ్వుల రారాజు,ప్రముఖ హాస్యనటుడు రాజబాబు 88వ జయంతి వేడుకలు ఆదివారం గోదావరి గట్టున ఉన్న రాజబాబు విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించి పేదలకు పండ్లు, స్వీట్లు,హాటు పంపిణీ చేశారు. రాజబాబు తమ్ముడు బాబి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బంధువులు, శ్రేయోభిలాషులు, నగర ప్రముఖులు హాజరై రాజబాబు విగ్రహానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. రాజబాబు నటనలోని ప్రత్యేకతను,వ్యక్తిగా ఆయన ఉన్నత వ్యక్తిత్వాన్ని వక్తలు కొనియాడారు. తమ్ముడు బాబి అన్నయ్య గురించి చెబుతూ పుణ్యమూర్తుల ఉమామహేశ్వరరావు, వెంకట రవణమ్మ దంపతులకు మొదటి సంతానంగా రాజబాబు 1936 అక్టోబరు 20 న నరసాపురంలో జన్మించారు. 1960 సంవత్సరంలో సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టి 590 చిత్రాల్లో నటించి గొప్ప పేరు ప్రఖ్యాతులతో హాస్యనటుడిగా అందరి హృదయాలలో నిలిచిపోయారు. చిన్న వయసులోనే ఎంతో తారాస్థాయికి చేరుకున్నారని, 60 మందిని డిగ్రీ చదివించారు,70 మందికి పెళ్ళిళ్ళు చేసి ఇప్పటికీ గుర్తుంచుకునేలా నిలిచారు. ఆయన చనిపోయి 41 సంవత్సరాలైనా ఆయన నటించిన చిత్రాల ద్వారా పండించిన పాత్రల ద్వారా ఇప్పటికీ ఎప్పటికీ జనాలు గుర్తు చేసుకుంటూ ఉంటారు.రాజబాబు సినిమా అనేపదం ఉన్నంతవరకు రాజబాబు చిరంజీవే. కార్యక్రమంలో రాజబాబు మేనల్లుడు బీఎస్ఎన్ఎల్ వాసు, రాజబాబు మిత్రమండలి మునిని వెంకటేశ్వరరావు (బాబులు), పట్నాయక్, గణేష్, లక్ష్మీనారాయణ (బాబి),మల్లు రవి,కట్టా చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

### ప్రజాస్వామ్య రక్షణకు

## మెరుగైన పత్రికలు కావాలి.. కరపత్రాలుగా కావద్దు..

### - కార్పొరేట్ మీడియా విష కొరల్లో చిక్కుకున్న ప్రజా "మీడియా" - దమ్మున్న మీడియా ను ప్రజాస్వామ్యానికి అంకితం చేద్దాం.. - మేడా శ్రీనివాస్ ఆవేదన

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఇప్పుడున్న కార్పొరేట్ మీడియా ఆనాడే వుండి వుంటే నేటికి భారతీయులు బ్రిటిష్ పాలనలోనే ఉండేవారని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (అర్పిసి) ప్రధాన కార్యాలయంలో జరిగిన పార్టీ వారాంతపు సమావేశంలో అర్పిసి వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ తీవ్ర ఆక్షేపణ వ్యక్తపరిచారు. వారాంతపు సమావేశంలో అయన మాట్లాడుతూ భారతదేశంలో ప్రజా సమస్యలను సమాజానికి తెలియపరిచే పత్రికలను ప్రజలు ప్రోత్సహించాలని, దురదృష్ట వసాత్తు వాస్తవాలను వెలుగు చూపే పత్రికలు కనుమరుగైపోతున్నాయని , కొన్ని వ్యాపార రాజకీయ పార్టీ లకు , కార్పొరేట్ పెత్తందారి శక్తులకు సొంత భజనలు చేస్తు పత్రికల అర్థాన్ని కొన్ని భలహీనతలతో కొంతమందికి కరపత్రాలుగా మార్చేశారని , కార్పొరేట్ మీడియా శక్తులు ప్రజలను అసాంఘిక, అస్లీల వార్తలకు బానిసలుగా మార్చేస్తున్నారని , ఒకప్పుడు మీడియా అంటే సమాజం కోసం ,భవిష్యత్ కోసం పురుడు పోసుకున్నదనే బావజాలం ప్రజల్లో వుండేదని ,నేటి కార్పొరేట్ మీడియా అంటే నేరస్తులను, మాఫియా నేతలను రాత్రికి రాత్రి నేతలుగా తయారు చేస్తున్న బ్యూటిపార్లర్స్ వలే తయారయ్యాయని,యువత సమాజం కోసం,వారి భవిష్యత్ కోసం ఆలోచనలు చేయకుండా ఒక రకమైన కార్పొరేట్ కుట్రలతో వారి దృష్టిని దారి మళ్ళించే వార్త కధనాలకు వ్యూహాత్మకంగా అలవాటు చేస్తున్నారని ,కార్పొరేట్ మీడియా సృష్టి కారణంగా అందం, ఒక చక్కటి నటన కూడా లేని వారిని అగ్ర నటి, నటులుగా ప్రమోట్ చేస్తున్నారని, స్త్రీ గౌరవాన్ని బజారున పెడుతున్నారని, ఏ అర్హతా లేక పోయినా రాత్రికి రాత్రి పాలకులుగాను ,నేతలు గాను సృష్టింప బడుతున్నారని, అత్యున్నత ప్రజాస్వామ్యం గల భారతదేశం నేడు కార్పొరేట్ మీడియా కబంద హస్తల్లో చిక్కుకుని విలవిలలాడుతుందని, ప్రజాస్వామ్య రక్షణ కోసం వ్యాపార రాజకీయ పార్టీల సొంత కరపత్రికల వంటి కార్పొరేట్ మీడియా కాకుండా మెరుగైన సామజిక భాద్యత గల ప్రజా మీడియా నేడు కావాలని, కార్పొరేట్ మాఫియా మీడియా శక్తులను ప్రజలు ప్రశ్నించలేని తత్వంతో భయం భయం గానే కోటి ఆశలతో మెరుగైన సమాజాన్ని కోరుతున్నారనీ మేడా శ్రీనివాస్ భావించారు. ఈ సభకు అర్పిసి సీనియర్ సెక్యులర్ పెండ్యాల కామరాజు అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో అర్పిసి సెక్యూలర్స్ సర్వశ్రీ డి.వి.ఆర్ మూర్తి,సిమ్మా దుర్గారావు,వర్ధనపు శరత్ కుమార్, దూడ్డే త్రినాధరావు,సుంకర వెంకట భాస్కర రంగారావు, వాడపల్లి జ్యోతిష్,ఆకుల మణికాంత్, అడపా శేషగిరి, లంక వీర వెంకట సత్యనారాయణ, దోషి నిషాంత్,గుడ్ల దుర్గా ప్రసాద్, బసా సోనియా దోషి సుజల్,దోషి మోక్ష తదితరులు పాల్గొన్నారు .

### అలరించిన

## కోరుకొండ ప్రభ స్వర ప్రభంజనం

### - శతగానప్రభ బిరుదు ప్రదానం

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఆమె గానం వీనులవిందు.ఆ గాత్రం సంగీత ప్రియులను తన్మయత్వంలో ముంచెత్తింది.సోగ్గాడు శ్రీ శోభన్‌బాబు కల్చరల్ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు శ్రీ వెంకటేశ్వర ఆనం కళా కేంద్రంలో వర్ధమాన గాయనీమణి కోరుకొండ ప్రభ 116 పాటలతో నిర్వహించిన"స్వర ప్రభంజనం" కార్యక్రమం సినీ సంగీత అభిమానులను మైమరిపించి ఉర్రూతలూగించింది. ఆహుతులందరూ గోదావరి తీరంలో అలల ఒడిలో సేద తీరేలా చేసింది. కార్యక్రమంలో పలువురు గాయనీ గాయకులు షేక్ మదరషా అలి,మల్లాది రాజేశ్వరరావు, బి.హెచ్.రామకృష్ణ, బోడపాటి శ్రీనివాస్,కొలుసు వెంకటేశ్వరరావు, ఎస్.ఎం.ఆర్. కిషోర్, చిర్ల నవీన్, కృష్ణవేణి,భారతి, సూర్యకుమారి, లక్ష్మి,శ్రీదేవి కూడా తమ గాత్ర మాధుర్యాన్ని పంచారు. కార్యక్రమంలో భారత్ వికాస్ పరిషత్ రాష్ట్ర పూర్వాధ్యక్షుడు, కళారత్న పి.వి.ఎస్. కృష్ణారావు, డాక్టర్ కంటే వీరన్న చౌదరి,లయన్ గుబ్బల రాంబాబు,బళ్ళ శ్రీనివాసరావు,మాజీ కార్పొరేటర్ బళ్ళ సత్యవతి,జి.వి.రమణ, రాయుడు చంద్రకుమార్, పతివాడరామరాజు, యరక కొండబాబు, ఆకుల రాంబాబు, కసిరెడ్డి రాంబాబు, సాప్రమాట్ కె.కృష్ణ,అక్కినేని యేసుబాబు ,ఆది మూలం సాయిబాబా, పాల్గొన్నారు.

## బొబ్బిల్లంకలో రహదారి మార్గంలో పొంచి వున్న మృత్యువు

### - ఇరిగేషన్ మరియు ఆర్ అండ్ బి అధికారులు స్పందించాలి
### - బిజెపి పార్టీ రాజానగరం నియోజకవర్గ కన్వీనర్ నీరుకొండ వీరన్న చౌదరి



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** గోదావరి జిల్లా సీతానగరం మండలం బొబ్బిల్లంక గ్రామం అశోక్ నగర్ అంబేద్కర్ బొమ్మ దగ్గర గత మూడు నెలల క్రితం ఉధృత గోదావరి వలన సమీప ప్రాంతంలో గోదావరి ఏటిగట్టు బలహీనంగా ఉండడంతో ఇరిగేషన్ అధికారులు పెద్ద పెద్ద నల్లటి బండరాళ్లను లారీలతో రోడ్డు మార్గానికి సగం పైగా వేయడం జరిగింది. రాజమహేంద్రవరం నుండి సీతానగరం వరకు నిత్యం జనసంచారం, వాహనాల రద్దీతో ఉంటుందని బొబ్బిల్లంక గ్రామ అశోక్ నగర్ అంబేద్కర్ బొమ్మ వద్ద ప్రమాదం పొంచి ఉందని దాంతో ప్రజలు భయపడుతున్నారని బిజెపి పార్టీ రాజానగరం నియోజకవర్గ కన్వీనర్ నీరుకొండ వీరన్న చౌదరి విలేకరులకు తెలిపారు. పగటి పూట సమయంలో వాహనదారులు ఈ నల్లటి పెద్ద రాళ్ళను గమనించడానికి వీలున్నా, వర్షాల సమయంలో రోడ్డుకు అడ్డంగా వేసిన ఈ నల్లటి రాళ్ళను వాహనదారులు గమనించడం కష్టతరంగా మారుతుందని దాంతో నాలుగు చక్రాల వానదారులు,ద్విచక్ర వాహనదారులు ఆందోళన చెందుతున్నారని వీరన్న చౌదరి అన్నారు. ఆర్ అండ్ బి జిల్లా అధికారులు అలాగే ఇరిగేషన్ జిల్లా అధికారులు తక్షణమే స్పందించి ఒక పైపు రహదారి మార్గానికి సగానికి పైగా ఉన్న కొండ రాళ్ళను తొలగించి ప్రయాణికుల రక్షణ చర్యలు చేపట్టాలని తెలియజేస్తున్నానని నీరుకొండ అన్నారు. ఈ ప్రాంతం నందు ఇప్పటికే ఎన్నో ప్రమాదాలు జరిగాయని ప్రభుత్వ రహదారుల శాఖ మరియు ఇరిగేషన్ అధికారులు ఎందుకు స్పందించడం లేదని మండల,జిల్లా అధికారుల నిర్లక్ష్యంపై వీరన్న చౌదరి మండిపడ్డారు. ఇటీవల కాలంలో కాతేరు నుండి సీతానగరం వరకు అక్కడక్కడ కొంతమేర రోడ్డు బాగుండడంతో ఈ రోడ్డు నిత్యం రద్దీగా మారిందని రాత్రి వేళల్లో కూడా మితి మీరిన వేగంతో యువత వాహనాలు నడపడం సహజంగా మారిందని అదుపు తప్పితే ప్రమాదానికి గురయ్యే అవకాశం వున్నదని ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకొని ప్రమాదకర నల్లటి రాళ్ళను తొలగించాలని మండల ప్రజలు ఇప్పటికే ఎన్నోసార్లు సంబంధిత అధికారులకు తెలియ జేసినా అధికారులు ఏమాత్రం స్పందించకపోవడం సమంజసం కాదని ఆయన అన్నారు. జరగరాని ప్రమాదం జరిగితే బాధ్యులు ఎవరని పట్టించుకోవాల్సిన అధికారులకు పట్టింపు లేకపోవడం సరికాదని రహదారిపై పొంచి వున్న ప్రమాదాలను అరికట్టేందుకు తక్షణమే అధికారులు స్పందించవలసిన బాధ్యత ఉందని ఆయన అన్నారు.

### జీ.వీ.వీ.ఎస్ ఇన్ఫ్రా అమెరికన్ సిటీ గేటెడ్ కమ్యూనిటీ

## నూతన వెంచర్ ప్రారంభోత్సవం

### - మెగా కస్టమర్ మేళాలో ప్రజలు విశేష స్పందన
### - బుద్దాల డవలపర్స్ ఆధ్వర్యంలో ప్రజలకు అందుబాటు ధరలో విల్లాస్, ఇండిపెండెంట్ హౌసెస్, అన్ని సౌకర్యాలతో స్థలాలు లభ్యం



**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం బొమ్మూరు ప్రాంతంలో బుద్దాల డవలపర్స్ ఆధ్వర్యంలో జీ వీ వీ ఎస్ ఇన్ఫ్రా అమెరికన్ సిటీ 20ఎకరాలలో గేటెడ్ కమ్యూనిటీ వెంచర్ నూతన ప్రారంభోత్సవం సందర్భంగా మెగా కస్టమర్ మేళా నిర్వహించారు. ఈ మేళా కు కస్టమర్లను నుంచి భారీ స్పందన లభించింది. ఈ వెంచర్ ప్రారంభోత్సవానికి నగర ప్రముఖులు హాజరయ్యారు. బుద్దాల డవలపెర్స్ చైర్మన్ వెంకన్న,ఎం.డీ అమ్మిరాజు,ఏజీఎం ప్రకాష్ కార్యక్రమానికి వచ్చిన అతిథులను ఆహ్వానించారు. యాజమాన్యం మాట్లాడుతూ దశమి పండుగ ఆఫర్ సంధర్భంగా ఈ వెంచర్ ప్రారంభోత్సవ ఆఫర్ గా మంచి తక్కువ ధరకు ప్రజలు రిజిస్ట్రేషన్ చేసుకోబోతున్నారు, 20 ఎకరాలలో డూప్లెక్స్ హౌసెస్, ఇండిపెండెంట్ హౌసెస్ మా ప్రత్యేకత, మంచి వాతావరణం తో,రుడా అనుమతులతో, 80 శాతం బ్యాంక్ లోన్ సదుపాయం, పంతం చారిటబుల్ ట్రస్ట్ అధినేత పంతం కొండలరావు, పలువురు ప్రముఖులు హాజరయి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

### ఎన్డీఏ ఆధ్వర్యంలో పల్లె పండుగతో

## గ్రామాల్లో పారిశుధ్యానికి భలే మోక్షం

**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్:** ఎన్డీఏ ప్రభుత్వం పల్లెల ప్రగతికి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పల్లె పండుగతో ఊరి చివర్లలో ఉన్న భారీ పారిశుద్ధ్యనికి భలే మోక్షం లభించిందని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పల్లె పండుగ పేరుతో ప్రతి గ్రామానికి శాసనసభ్యులతో పాటు ప్రజా ప్రతినిధులు అధికారులు రావడంతో యుద్ధ ప్రాతిపదికన చెత్తా,చెదారాన్ని జోరుగా తొలగించే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. దీంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రతి రెండు మూడు మాసాలకు ఒకసారి ఇటువంటి కార్యక్ర మాలు నిర్వహిస్తే బాగుంటుందంటున్నారు. ఎన్డీఏ ప్రభుత్వంలోనైనా చెత్త నుండి సంపద కేంద్రాలు పని చేయడానికి చర్యలు తీసుకుంటే పారిశుధ్య నిర్మూలనతో పాటు ప్రజారోగ్యం పరిరక్షించబడుతుందని పలువురు వాపోతున్నారు. అదేవిధంగా ప్రతి గ్రామానికి ఉన్న డంపింగ్ యార్డ్ ల నిర్వహణకు చర్యలు చేపడితే ప్రతి గ్రామంలో ఊరు చివర ఉంటున్న వ్యర్థాల దుర్వాసనకు స్వస్తి పలకవచ్చు అంటున్నారు.

## దేవీ చౌక్ శరన్నవరాత్రి ముగింపు ఉత్సవంలో ఆదిత్య వాలంటీర్ల సేవలు

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక ఆదిత్య డిగ్రీ మరియు మహిళా డిగ్రీ కళాశాలల ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు గత 15 సంవత్సరాలుగా క్రమం తప్పకుండా దేవి చౌక్ లో జరిగే శరన్నవరాత్రి మహోత్సవాలలో అసాధారణ రీతిలో విశేష సేవలు చేసి ప్రస్తుతం 91వ శరన్నవరాత్రి మహోత్సవాల్లో, భక్తులకు తమ సహాయ సహకారాలు అందిస్తూ అన్నదాన కార్యక్రమంలో భోజన వడ్డన కార్యక్రమాలలో అనేక సేవలు చేస్తూ ఆలయ ఉత్సవ కమిటీ సభ్యుల యొక్క ప్రశంసలకు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆదిత్య విద్యాసంస్థలు చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి రాజమండ్రి కళాశాలలో ఇప్పుడు సమాజ సేవకు ఆధ్యాత్మిక సేవకు ముందు ఉంటూనే, ప్రణాళిక బద్ధంగా చదువులో కూడా ముందు వుండడం ముదావహం అని తెలిపారు. ముగింపు ఉత్సవంలో పాల్గొన్న వాలంటీర్లకు ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ బి హెచ్ వి రమాదేవి ,కె.మహేశ్వరి, పి.సాయిలు సహకరించారు. వాలంటీర్లను ఆదిత్య ప్రిన్సిపాల్స్ సిహెచ్. ఫణి కుమార్ ఎస్.కె.ఎన్ రెహమాన్ , రామకృష్ణ, చంద్రశేఖర్లు అభినందించారు.

## రాజమండ్రిలో 23న కె ఆర్ ఫ్రూట్ జ్యూస్ వారి 'కె.ఆర్ బిర్యానీ' ప్రారంభం

### - హెూటల్ జగదీశ్వరి ఆవరణలో కనకాల రాజా నూతన వ్యాపారానికి శ్రీకారం
### - మరిన్ని రుచికరమైన నాన్ వేజ్ ఐటమ్స్ మా ప్రత్యేకత

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఇప్పటివరకు ఫ్రూట్ జ్యూస్ వ్యాపారంలో ఆరితేరిన ఛాంబర్ బిల్డింగ్ ట్రస్ట్ మాజీ కార్యదర్శి కనకాల రాజా ఇప్పుడు 'కె.ఆర్ బిర్యానీ' కొత్త వ్యాపారాన్ని ప్రారంభిస్తున్నారు. కె ఆర్ ఫ్రూట్ జ్యూస్ పేరుతొ కోటిపల్లి బస్టాండ్‌లో వ్యాపారం సాగిస్తుండగా, తాజాగా రావులపాలెంలో కూడా ఫ్రూట్ జ్యూస్ వ్యాపారం మొదలు పెట్టి విజయవంతంగా నిర్వహిస్తున్నారు. స్థానిక పాత మేడూరి హెూటల్, ప్రస్తుతం హెూటల్ జగదీశ్వరి ఆవరణలో 'కె ఆర్ బిర్యానీ'నూతన వ్యాపారాన్ని ఈనెల 23వ తేదీ బుధవారం ఉదయం ప్రారంభిస్తున్నారు. చికెన్ పీస్ బిర్యానీ, ధమ్ బిర్యానీ,మటన్ బిర్యానీ,ప్రాన్స్ ఫ్రై బిర్యానీ, కొబ్బరి అన్నం కోడికూర, నాన్ వెజ్ మీల్స్,నాన్ వెజ్ కర్రీస్ లభిస్తాయని కనకాల రాజా చెప్పారు. మా ఈ నూతన వ్యాపార ప్రారంభోత్సవ సందర్భంగా ఖాతాదారులు, శ్రేయోభిలాషులు, బంధుమిత్రులు విచ్చేసి,మా వ్యాపారాభివృద్ధికి తోడ్పడాలని కోరారు.

## మేడా చేతుల మీదుగా పటేల్ జయంతి వేడుకల ఆహ్వాన పత్రికావిష్కరణ

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** "ఏజెన్సీ టైగర్"కి.శే.ముత్యాల ముత్యాల రాయుడు మిత్రమండలి మరియు మేడా మహా మిత్రమండలిల సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 31వ తేదీ ఉదయం రాజమహేంద్రవరం ఆనంద్ నగర్ మునిసిపల్ కార్పొరేషన్ హైస్కూల్ (జమున స్కూల్) సమీపం లోని సమాజ సేవకురాలు కొట్టాపు దేవి నివాసం వద్ద మరియు సాయంత్రం ఆర్యాపురం ఆకుల అపార్మెంట్స్ ఎదురుగా నిర్వహించ తలపెట్టిన భారత తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ 149వ జయంతి వేడుకల ఆహ్వాన పత్రాన్ని పై రెండు మిత్రమండలిల గౌరవ సలహాదారు మేడా శ్రీనివాస్ ఆదివారం రాత్రి ఆర్పిసి ప్రధాన కార్యాలయంలో ఆవిష్కరించారు.దేశ సమైక్యత కోసం జీవితాంతం కృషి చేసిన పటేల్ జయంతి వేడుకల విజయవంతానికి తన సంపూర్ణ సహాయ సహకారాలను అందించగలనని మేడా ఈ సంధర్బంగా నిర్వహకులకు హామీ ఇచ్చినట్లు "ఏజెన్సీ టైగర్" కీ.శే.ముత్యాల ముత్యాలరాయుడు మిత్రమండలి ప్రజా సంబంధాల అధికారి సంగిరెడ్డి వెంకట రమణ (రెడ్డి రమణ), మేడా మహా మిత్ర మండలి ప్రజా సంబంధాల అధికారి కొమ్ము సుధీర్‌కుమార్‌లు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు.

## బెల్లంకొండ ఈసారి గురి తప్పదా..?

యాక్షన్ హీరో అయ్యే అన్ని క్వాలిటీస్ ఉన్నా కూడా లక్ కలిసి రాక అలా వెనకబడిపోయాడు బెల్లంకొండ హీరో సాయి శ్రీనివాస్. సక్సెస్ తో సంబంధం లేకుండా వరుస సినిమాలు చేస్తూ వెళ్తున్న బెల్లంకొండ స్పీడుకు ఈమధ్య బ్రేకులు పడ్డాయి. ప్రస్తుతం అతను మళ్లీ తన దూకుడు కొనసాగిస్తున్నాడు. ఒకేసారి సెట్స్ మీద మూడు సినిమాలు ఉంచాడు. అన్ని సినిమాలు క్రేజీ కాంబినేషన్స్ తో సెట్ చేసుకున్నాడని తెలుస్తుంది. బెల్లంకొండ శ్రీనివాస్ టైసన్ నాయుడు సినిమా చేస్తున్నాడు. ఆ సినిమా షూటింగ్ చివరి దశకు చేరుకుందని తెలుస్తుంది. ఈ సినిమాతో పాటుగా బైరెడ్డి లుధీర్ డైరెక్షన్ లో ఒక ప్రాజెక్ట్ సెట్ అయ్యింది. భారీ బడ్జెట్ తో తెరకెక్కుతున్న ఈ సినిమా స్టోరీ నెక్స్ట్ లెవెల్ లో ఉంటుందని టాక్. దీనితో పాటు కౌశిల్ డైరెక్షన్ లో కూడా ఒక సినిమా చేస్తున్నాడు బెల్లంకొండ హీరో. ఇవన్నీ లైన్ లో ఉండగా విజయ్ కనకమేడల డైరెక్షన్ లో ఒక సినిమా చేస్తున్నాడు. ఈ సినిమాలో బెల్లంకొండ శ్రీనివాస్ తో పాటు నారా రోహిత్, మంచు మనోజ్ లు కూడా ఇంపార్టెంట్ రోల్స్ లో నటిస్తున్నారు.

## ఆఖరికి బడా హీరోయిన్ రంగంలోకి..

ఒకప్పుడు ఇండియా అంటే సినిమా రంగంలో బాలీవుడ్ గురించే ఎక్కువగా చెప్పుకునే వారు. కానీ, ఈ మధ్య కాలంలో సౌత్ ఇండియన్ సినిమా రంగాల హవా కూడా కనిపిస్తోంది. ముఖ్యంగా టాలీవుడ్ రేంజ్ భారీ స్థాయిలో పెరిగిపోయింది. దీనికి ఎన్నో చిత్రాలు దోహదం చేశాయి. అలాంటి వాటిలో 'పుష్ప ది రైజ్' ఒకటి. సుకుమార్ దర్శకత్వంలో అల్లు అర్జున్ హీరోగా నటించిన ఈ చిత్రం సంచలనమే సృష్టించింది. గంథపు చెక్కల స్మగ్లింగ్ నేపథ్యంతో మాస్ యాక్షన్ ఎంటర్టైనర్‌గా వచ్చిన 'పుష్ప ది రైజ్' మూవీ పాన్ ఇండియా రేంజ్‌లో సక్సెస్ సాధించడంతో.. దీనికి సీక్వెల్‌గా 'పుష్ప ది రూల్' మూవీని తీస్తున్నారు. ఇందులో పుష్పరాజ్ రూలర్‌గా మారడాన్ని చూపించబోతున్నారు. దీంతో ఈ చిత్రంపై హైప్ అదిరిపోయేలా పెరిగిపోతోంది. అందుకు తగ్గట్లుగానే దీన్ని గతంలో కంటే ఉన్నతంగా రూపొందిస్తున్నారు. ఫుల్ లెంగ్త్ యాక్షన్‌తో క్రేజీ కాంబినేషన్‌లో వచ్చిన 'పుష్ప ది రైజ్' మూవీలో సమంత రూత్ ప్రభు చేసిన స్పెషల్ సాంగ్ ఏ రేంజ్‌లో హిట్ అయిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ పాట దేశ వ్యాప్తంగా ఓ ఊపు ఊపేసింది. దీంతో ఇప్పుడు ఎన్నో అంచనాల నడుమ రూపొందనున్న 'పుష్ప ద రూల్' మూవీలో కూడా అదిరిపోయే ఐటెం సాంగ్‌ను పెట్ట బోతున్నట్లు ఇప్పటికే సమా చారం బయటకు వచ్చేసింది. 'పుష్ప ది రూల్' సినిమాలో బాలీవుడ్ బ్యూటీతోనే స్పెషల్ సాంగ్ చేయించబోతున్నారని ఎప్పటి నుంచో వార్తలు వస్తు న్నాయి. ఈ క్రమంలోనే జాన్వీ కపూర్, త్రిప్తి డిమ్రీ, మలైకా అరోరా, సమంత, పూజా హెగ్డే సహా ఎంతో మంది హీరోయిన్ల పేర్లు తెరపైకి వచ్చాయి. కానీ, వీళ్లెవరూ కన్ఫార్మ్ కాలేదు.

## సినీ వాయిస్

## కన్నీరు పెట్టిస్తోన్న సుదీప్ పోస్ట్!

కన్నడ నటుడు సుదీప్ తల్లి సరోజ (86) కన్ను మూసిన సంగతి తెలిసిందే. తాజాగా తల్లితో ఉన్న జ్ఞాపకాలను కు మారుడు సుదీప్ పంచుకుంటూ ఎంతో ఎమోషనల్ అయ్యాడు. దీనికి సంబంధించిన సోషల్ మీడియాలో అతడు పెట్టిన పోస్టు యావత్ ప్రేక్షకాభిమానుల్ని కన్నీటి సంద్రం చేసింది. నన్ను ఎంతో ప్రేమగా, జాగ్రత్తగా, నా జీవితానికి ఓ అర్థం ఇచ్చింది అమ్మ. ప్రతీ క్షణాన్ని ఎంతో గొప్పగా సెలబ్రేట్ చేసింది. మనిషి రూపంలో ఆమె నా దేవత. ఆమె నా పండగ.ఆమె నా గురువు. నా శ్రేయోభిలాషి. నా మొదటి అభిమాని. నా ఫ్లాప్ సినిమాల్ని సైతం ప్రేమించింది. అలాంటి తల్లి ఇప్పుడు ఓ జ్ఞాపకంగా మారిపోయింది. నా బాధను చెప్పేందుకు మాటలు రావడం లేదు. తను లేదు అన్న వాస్తవాన్ని జీర్ణించుకో లేకపోతున్నా. అంతా శూన్యంగా ఉంది. ఒక్క రోజులో అంతా మారిపోయింది. అమ్మ నాకు ప్రతీ ఉదయం మెసెజ్ కాల్ చేస్తుంది. ఉదయం 5 గంటల 30 నిమిషాలకు గుడ్ మార్నింగ్ మెసెజ్ వస్తుంది. అలా నాకు అక్టోబర్ 18న చివరి మెసెజ్ వచ్చింది. అక్టోబర్ 19న మెసెజ్ వచ్చిందా? లేదా? అన్నది నేను చూడలేదు. అప్పుడు నేను బిగ్ బాస్ సెట్ లో ఉన్నా. చాలా కాలం తర్వా నా తల్లికి నేను మెసెజ్ చేయకుండా ఉన్నది ఆ రోజే. ఆ తర్వాత ఫోన్ చేసి అంతా ఒకే అని అడగాలనుకున్నా. కానీ బీబీ టీమ్ తో చర్చలతో సాధ్యం కాలేదు. కాసేపటికి స్టేజ్ మీదకు వెళ్లాను. ఆ కాసేపట్లోనే ఆసుపత్రిలో చేర్చారని వార్త వచ్చింది. కాసేటికే స్టేజ్ మీద ఉండగానే కండీ షన్ క్రిటికల్ అనే మెసేజ్ వచ్చింది. ఏం చేయలేని నిస్సహాయుడిని అ య్యా. శనివారం ఎపిసోడ్ కాబట్టి చాలా విషయాలు డీల్ చేయాలి. కానీ నా బుర్రలో అమ్మ ఆలోచనలే. అయినా షూట్ ముగించా. ఎందుకంటే? పనిపట్ల శ్రద్ధ, భక్తి, అంకిత భావం ఉండాలని నేర్పింది అమ్మనే. నేను ఆసుపత్రికి వెళ్లే టైమ్ కి అమ్మ వెంటిలేటర్ మీద ఉంది. అది చూసి తట్టుకోలే కపోయా. చివరికి చావుతో పోరాడి ఓడిపోయింది. కొన్ని గంటల్లోనే అంతా అయిపోయింది. ప్రేమగా పిలిచే అమ్మ లేదని నన్ను నేను సముదాయించుకున్నా. ఇక హాయిగా విశ్రాంతి తీసుకో అమ్మా నీ దీపు అంటూ ప్రేక్షకాభిమానుల్ని సుదీప్ ఏడిపించాడు.

## మీనాక్షికి మంచి రోజులొచ్చినట్టేనా..?

సుశాంత్ హీరోగా వచ్చిన ఇచ్చట వాహనములు నిలపరాదు సినిమాతో హీరోయిన్ గా టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది మీనాక్షి చౌదరి. ఆ తర్వాత వరుసగా యువ హీరోల సరసన ఛాన్స్ అందుకుంది. ఐతే మహేష్ బాబుతో గుంటూరు కారం, తమిళ హీరో దళపతి విజయ్ తో గోట్ సినిమాలో నటించిన మీనాక్షి ఆ సినిమాలతో పెద్దగా మెస్మరైజ్ చేసింది ఏమి లేదు. ఐతే అమ్మడు మాత్రం ఇప్పుడు వరుస సినిమాలతో రాబోతుంది. ముఖ్యంగా నెల రోజుల్లోనే 3 సినిమాలతో తన లక్ టెస్ట్ చేసు కుంటుంది మీనాక్షి చౌదరి. మీనాక్షి చౌదరి ప్రస్తుతం దుల్కర్ సల్మాన్ తో లక్కీ భాస్కర్ సినిమా చేస్తుంది. ఆ సినిమా నవంబర్ ఫస్ట్ వీక్ రిలీజ్ అవుతుంది. ఇదే కాకుండా విశ్వక్ సేన్ తో మెకానిక్ రాకీ, వరుణ్ తేజ్ మట్కా సినిమాల్లో నటిస్తుంది.

ఐతే ఈ సినిమాలన్నిటిలో కూడా మీనాక్షి లీడ్ హీరోయిన్ గా నటించడం విశేషం. తప్పకుండా ఈ సినిమాల ఫలితాలు అమ్మడి కెరీర్ కి మంచి బూస్ట్ ఇస్తాయని చెప్పొచ్చు. మంచి ఫాంలోకి రావాల్సిన టైం లో మీనాక్షి ఇలా సైడ్ రోల్స్ చేయడంతో ఆడియన్స్ షాక్ అయ్యారు. కానీ అమ్మడు త్వరగానే తిరిగి కరెక్ట్ రూట్ లోకి వెళ్తుంది. రాబోతున్న సినిమాల్లో ఏ ఒక్క రోల్ క్లిక్ అయినా సరే మీనాక్షికి మంచి రోజులు వచ్చినట్టే అని చెప్పొచ్చు. అటు మహేష్, విజయ్ లాంటి హీరోలతో చేసినా యువ హీరోలకు అమ్మడు బెస్ట్ ఆప్షన్ అనిపిస్తుంది. ఎలాగు తన ఛార్మింగ్ తో ఎట్రాక్ట్ చేస్తున్న ఈ అమ్మడు కొద్దిగా ట్రై చేస్తే సౌత్ టాప్ హీరోయిన్ రేంజ్ కి వెళ్లే ఛాన్స్ కూడా ఉంది. మీనాక్షి కూడా తన ప్రతి సినిమాకు తన ఫుల్ ఎఫర్ట్స్ పెట్టేస్తుంది.

## క్రీడావాయిస్

## వచ్చే నెలలో ఆ సిరీస్ అవసరం లేదు: సునీల్ గావస్కర్



రంజీ ట్రోఫీ సమయంలో వేరే సిరీస్‌లు నిర్వహించడంపై భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్ అసహనం వ్యక్తం చేశారు. ఒకేసారి వివిధ పర్యటనలు ఉండటంతో స్టార్ ఆటగాళ్లు అందుబాటులో లేక రంజీ ట్రోఫీ విలువ తగ్గిపోతోందన్నారు. ప్రస్తుతం టీమ్ఇండియా సీనియర్ జట్టు న్యూజిలాండ్‌తో మూడు టెస్టుల సిరీస్‌లో తలపడుతోంది. యువ ఆటగాళ్లతో కూడిన భారత్ ఎ జట్టు ఒమన్ వేదికగా జరుగుతున్న వర్ధమాన ఆసియాకప్ టీ20 క్రికెట్ టోర్నీలో ఆడుతోంది. దీంతో చాలామంది స్టార్ ఆటగాళ్లు ఈ రెండు సిరీస్‌ల్లో ఆడుతున్నారు. కొద్దిమంది మాత్రమే రంజీ ట్రోఫీ లో తమ రాష్ట్ర జట్లకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. "భారత్ ప్రస్తుతం న్యూజిలాండ్‌తో టెస్టు సిరీస్‌ను ఆడుతోంది. కొంతమంది వర్ధమాన ఆటగాళ్లు ఆసియా కప్‌లో పోటీ పడుతున్నారు. రంజీ ట్రోఫీ సీజన్ ప్రారంభమైంది. ఆటగాళ్లను ఇలాంటి సిరీస్‌ల్లో ఆడటానికి తీసుకెళ్లడం వల్ల రంజీ ట్రోఫీ విలువ తగ్గిపోతోంది. వచ్చే నెలలో ఆస్ట్రేలియా పర్యటనకు ముందు దక్షిణాఫ్రికాలో నాలుగు మ్యాచ్‌ల టీ20 సిరీస్ అవసరం లేదు. అక్టోబర్‌లో భారత్ ఎ జట్టు కూడా ఆస్ట్రేలియాలో పర్యటించనుంది. దీంతో దాదాపు 50 నుంచి 60 మంది ఆటగాళ్లు రంజీ ట్రోఫీలో తమ రాష్ట్ర జట్లకు అందుబాటులో ఉండరు. భారత్‌లా మరే దేశం కూడా దేశవాళీ టోర్నమెంట్‌ను ఇలా నిర్లక్ష్యం చేయట్లేదు" అని సునీల్ గవాస్కర్ మండిపడ్డారు. న్యూజిలాండ్‌తో మూడు టెస్టుల సిరీస్ నవంబర్ 5తో ముగుస్తుంది. అనంతరం భారత జట్టు సౌతాఫ్రికా టూర్‌కు వెళ్లనుంది. నవంబర్ 8 నుంచి సఫారీలతో నాలుగు టీ20ల సిరీస్ ఆడనుంది. తర్వాత టీమ్ఇండియా బోర్డర్-గావస్కర్ ట్రోఫీ కోసం ఆస్ట్రేలియాలో పర్యటించనుంది.

## ఆర్చరీ వరల్డ్ కప్ దీపికా కుమారికి రజత పతకం

భారత స్టార్ ఆర్చర్ దీపికా కుమారి రజత పతకంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఆర్చరీ వరల్డ్ కప్ ఫైనల్స్‌కు చేరిన ఆమెకు చైనా క్రీడాకారిణి లి జియామన్ నుంచి ప్రతిఘటన ఎదురైంది. లి ప్రతి రౌండ్‌లో ఆధిపత్యం ప్రదర్శించింది. దీంతో 0-6 తేడాతో దీపికాపై విజయం సాధించిన లి జియామన్ స్వర్ణం కైవసం చేసుకుంది. దాదాపు మూడేళ్ల తర్వాత ఆర్చరీ వరల్డ్ కప్ ఫైనల్‌కు వచ్చిన దీపికా అద్భుత ప్రదర్శన చేసింది. చివరిసారిగా 2022లో కుమార్తె జన్మించడంతో వరల్డ్ కప్ నుంచి వైదొలిగింది. ఈసారి సెమీస్ వరకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అప్రతిహతంగా వచ్చినా.. ఫైనల్‌లో మాత్రం తడబాటుకు గురైంది. ఇప్పటి వరకు తొమ్మిదిసార్లు వరల్డ్ కప్ ఫైనల్‌లో పోటీ పడి ఐదు రజతాలను సొంతం చేసుకుంది. ఒక కాంస్య పతకం కూడా సాధించింది. భారత్ తరఫున డోలా బెనర్జీ మాత్రమే బంగారు పతకం సాధించడం గమనార్హం. పురుషుల రికర్వ్ విభాగంలో తెలుగు తేజం ధీరజ్ బొమ్మదేవరకి ఓటమి ఎదురైంది. దక్షిణ కొరియా ఆర్చర్, పారిస్ కాంస్య పతక విజేత లీ వూ సియోక్‌కు ధీరజ్ గట్టి పోటీని చ్చాడు. కానీ, ఆఖర్లో ఒత్తిడిని తట్టుకోలేక పోవడంతో 2-4 తేడాతో ఓడిపోయాడు. దీంతో ఐదుగురితో కూడిన భారత బృందం కేవలం ఒకే ఒక్క పతకంతో వెనుదిరిగింది. ముగ్గురు కాంపౌండ్, ఇద్దరు రికర్వ్ ఆర్చర్లతో టీమ్ఇండియా బరిలోకి దిగింది. కేవలం దీపికా కుమారి మాత్రమే రజతం గెలుచుకుంది.

## డబ్ల్యూటీసీ టేబుల్‌లో టాప్ 4 ఎవరెన్ని మ్యాచ్‌లు ఆడాలి..? ఫైనల్‌కు చేరడం ఎలా..?

న్యూజిలాండ్‌తో టెస్టు సిరీస్ లో తొలి మ్యాచ్‌లో భారత్ 8 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. భారత్‌లో 36 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ రోహిత్ సేనపై కివీస్ కీలక విజయాన్ని నమోదు చేసింది. వచ్చే ఏడాది డబ్ల్యూటీసీ ఫైనల్ నేపథ్యంలో పాయింట్ల పట్టికలో ప్రస్తుతం భారత్ అగ్రస్థానంలోనే కొనసాగుతున్నప్పటికీ.. ముున్ముందు ప్రతి మ్యాచ్ కీలకం కానుంది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం టాప్ 4లో నిలిచిన జట్లు ఫైనల్ కు ముందు ఎన్ని మ్యాచ్‌లు ఆడాలి.. ఫైనల్‌కు చేరాలంటే సమీకరణాలు ఎలా ఉన్నాయో చూద్దాం. భారత్: ఇప్పటి వరకు ఆడిన 12 టెస్టుల్లో 8 విజయాలు సాధించిన భారత్ మూడింట్లో ఓడి ఒక దానిని డ్రా చేసుకుంది. దీంతో టీమ్ఇండియా ఖాతాలో 98 పాయింట్లు ఉన్నాయి. కివీస్‌పై ఓటమితో పర్సంటేజీలో 74.24 శాతం నుంచి 68.06 శాతానికి పడిపోయింది. ఈ సైకిల్‌లో భారత్ ఇంకా ఏడు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఆడాల్సిన మ్యాచ్‌లు.. న్యూజిలాండ్‌తో ఇంకో రెండు టెస్టులు బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో ఐదు టెస్టులు ఫైనల్‌కు చేరాలంటే.. ఇందులో కనీసం నాలుగింటిలో గెలిస్తేనే భారత్‌కు టాప్ 2లో నిలిచే ఛాన్స్ ఉంటుంది. ఎలాంటి పాయింట్ల కోత లేకుండా చూసుకోవాలి. స్లో ఓవర్ రేట్ ఉంటే ఆ ప్రభావం పాయింట్లపైనా, పర్సంటేజీపైనా పడుతుంది. రెండు సార్లు ఫైనల్ వరకూ వచ్చి నిరాశ పరిచిన టీమ్ఇండియా ఈసారి డబ్ల్యూటీసీ గదను దక్కించుకోవాలని అభిమానులు కోరుకుంటున్నారు. ఆస్ట్రేలియా: ఇక ఆసీస్ కూడా ఇప్పటి వరకూ 12 మ్యాచ్‌లు ఆడి 8 విజయాలు 3 ఓటములు, ఒక డ్రాతో రెండో స్థానంలో కొనసాగుతోంది. తన తదుపరి షెడ్యూల్‌లో భాగంగా భారత్‌తో ఐదు టెస్టులు ఆడనుంది. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో టాప్ 2 లో నిలిచిన రెండు జట్ల మధ్య సిరీస్ కావడంతో.. ప్రతి మ్యాచ్ ఫలితం ఇరు జట్లపై ప్రభావం చూపించనుంది. పస్తుతం 62.50 శాతం పర్సంటేజీతో ఆసీస్ కొనసాగుతోంది. ఆడాల్సిన మ్యాచ్‌లు.. భారత్‌తో ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌శ్రీలంకతో రెండు టెస్టులు మొత్తం ఏడు మ్యాచ్‌ల్లో కనీసం నాలుగింటిలో విజయం సాధిస్తేనే టాప్ 2లోనే ఉండి.. ఫైనల్‌కు చేరుకునే అవకాశం ఉంది. శ్రీలంక: ఈ సైకిల్‌లో శ్రీలంక 9 మ్యా చ్‌లు ఆడి ఐదు విజయాలు, 4 అపజయాలతో 55.56 పర్సంటేజీతో మూడో స్థానంలో ఉంది. ఆడాల్సిన మ్యాచ్‌లు.. దక్షిణాఫ్రికాతో రెండు టెస్టులు, ఆస్ట్రే లియాతో మరో రెండు టెస్టులు ఈ నాలుగింటిలో మూడు గెలిస్తేనే లంకకు ఫైనల్ అవకాశాలు ఏమైనా ఉంటాయి. న్యూజిలాండ్: సొంతగడ్డపై టీమ్ఇండియాను ఓడించి షాక్‌నిచ్చింది న్యూజిలాండ్. వరుసగా నాలుగు ఓటముల తర్వాత టెస్టుల్లో కివీస్‌కు దక్కిన విజయమిది.

ICC WORLD TEST

విశ్వంవాయిస్
తెలుగుదినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు

- భక్తి వాయిస్
- బిజినెస్ వాయిస్
- కెరీర్ వాయిస్
- సినీ వాయిస్
- క్రైం వాయిస్
- క్రీడావాయిస్
- హెల్త్ వాయిస్
- కిడ్స్ వాయిస్
- కిసాన్ వాయిస్
- సక్సెస్ వాయిస్
- తీర్పు వాయిస్
- వనిత వాయిస్
- విద్యా వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No3-168, Pedda Brahmangarveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph 9246033999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No 9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com